ధర తగ్గింపులు
బట్టలకు ధరలు పెరగలేదు. అనేక రకముల నేసేత, మిల్లు, సిల్కు, పెరిలిన్ వస్త్రములు ధరలు తగ్గించి అమ్ముచున్నాము.
అనేక రకముల గ్లాస్కో చాపులు, గ్లాస్కో టీలెలు, షర్టింగులు కోటింగులు వగైరా కంట్రోలు ధరలకు యివ్వగలము.
ఒక్కసారి మా షాపునకు దయచేయండి
లక్ష్మి జనరల్ స్టోర్సు,
బిసెంట్ రోడ్, గవర్నరుపేట, విజయవాడ-2.

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. No H. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 53. సంచిక 119

రోజ్ దర్బార్ బత్తీలు
మనవారు ప్రసిద్ధిగాంచినవి
N.K. SUBBIAH SETTY & SONS
KOKILA BUILDING "BANGALORE-2.

విజయవాడ, గురువారం 28-7-1966 THE ANDHRA PATRIKA MORNING * 6 పుటలు : 10 పైసలు

ఆర్థిక పరిస్థితి తీర్మానంపై లోక్‌సభలో చర్చ వాయిదా

ప్రతిపక్షం అభ్యర్థనకు ప్రధాని సమ్మతి: సభా గౌరవం పాటించాలని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూలై 27:

దేశంలో ప్రస్తుత ఆర్థిక పరిస్థితి పరిశీలించేందుకు, ఆర్థిక మంత్రి ప్రతిపాదించిన తీర్మానంపై చర్చను లోక్‌సభ వారు నేడు వాయిదా వేశారు పి ఎస్ పి నాయకుడు శ్రీ ఎస్. ఎన్ ద్వివేదీ ఈ చర్చను వాయిదా వేయాలని తిరిగి చేసిన విజ్ఞప్తికి ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి సమ్మతించారు.

ఈ విజ్ఞప్తిని ముందుగానే ఆమోదించి ఉన్నట్లయితే, గత రెండు రోజులలోను సభలో గలభా జరిగి ఉండేది కాదని ప్రతిపక్ష సభ్యులు పేర్కొన్నారు.

ప్రభుత్వంపై అవిశ్వాసం ప్రకటించే ఒక తీర్మానం సభముందు ఉన్నప్పుడు, విధానాలకు సంబంధించిన ఏ తీర్మానాన్ని చర్చించరాదని ప్రతిపక్ష సభ్యులు కోరారు. ఆర్థిక మంత్రి తీర్మానం కంటే, అవిశ్వాస తీర్మానానికి అగ్రస్థానం ఉండాలని వారు వాదించారు.

ప్రధాన మంత్రి జోక్యం చేసుకొని మాట్లాడుతూ సభవారు కోరినట్లయితే, అవిశ్వాస తీర్మానంపై చర్చ జరిగేంత వరకు, ఆర్థిక మంత్రి తీర్మానంపై చర్చ వాయిదా వేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఉన్నత సంప్రదాయాలు నెలకొల్పడంలో భారత్ పార్లమెంటు పేరుపొందినదనీ, కాపుగ ఆ సంప్రదాయాలు నిలబెట్టడం సభాపతి సభలోని అన్ని వర్గాల వారు సహకరించాలని ప్రధాన మంత్రి విజ్ఞప్తి చేశారు.

మధ్య కాల సమావేశాలు జరిగేటప్పుడు, ప్రభుత్వ విధానాలకు సంబంధించిన ముఖ్యమైన నిర్ణయాలపై చర్చ, పార్లమెంట్ సమావేశమైన మొదటి రోజునే జరగడం పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో గురి లేక బడిన గౌరవ ప్రదమైన సూత్రమని శ్రీమతి ఇందిరా గాంధి పేర్కొన్నారు. ఆ సూత్రం, అవసరాలనుబట్టి అనుసరించి ఆర్థిక మంత్రి తన తీర్మానాన్ని సభముందు ఉంచారని, అంతే గాని, అవిశ్వాస తీర్మానంపై చర్చను బలహీన పరచడానికి కాదని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు.

ప్రభుత్వం సత్వరా ప్రతిపత్తాలను గౌరవిస్తోందని, వారి సహకారం పొందడానికి యత్నిస్తున్నదని శ్రీమతి గాంధి అన్నారు. సభా కార్యక్రమాలకు అంతరాయం కలుగజేసే అధికేప్పణలను ప్రభుత్వం మన్నించదని ఆమె చెప్పారు. ప్రశాంతమైన చర్చ పునరుద్ధరణ జరిగినప్పుడు, ప్రభుత్వం ఈ వ్యవహారం గురించి యోచించిందని, సభవారు కోరినట్లయితే చర్చ వాయిదా వేయడానికి సంసిద్ధంగా ఉందని ఆమె వివరించారు.

ఆర్థిక మంత్రి తీర్మానంపై చర్చను తిరిగి కొనసాగించవలసిందిగా సభాపతి కోరినప్పుడు, అవిశ్వాస తీర్మానాన్ని చర్చించాల్సి అయ్యేవరకు ఈ తీర్మానాన్ని వాయిదా వేయవలసిందిగా శ్రీ ఎస్. ఎన్. ద్వివేదీ తిరిగి విజ్ఞప్తి చేశారు. అవిశ్వాస తీర్మానం చర్చ జరగవలసి ఉన్న సమయంలో విధానానికి సంబంధించిన తీర్మానాన్ని భవిష్యత్తులో తీసుకురాకుండా ఉండే విషయం ప్రభుత్వం చూస్తుందని సభానాయకుడు విన్న చెప్పారని శ్రీ ద్వివేదీ పేర్కొన్నారు.

అలాగైనట్లయితే తీర్మానం పై చర్చ కొనసాగుతున్నదని తమ విజ్ఞప్తిని మన్నించవందున కొందరు సభ్యులు చర్చను బహిష్కరించారని శ్రీ ద్వివేదీ వివరించారు. అవిశ్వాస తీర్మానం తర్వాత ఈ తీర్మానంపై చర్చ జరిగితే పాల్గొనడానికి ఈ సభ్యులకు అభ్యంతరం లేదని ఆయన అన్నారు.

చర్చ వాయిదా వేయడానికి ప్రధాన మంత్రి అంగీకరించినందుకు స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ ఎన్. జి. రంగా వారిని అభినందించారు. ప్రభుత్వానికి వివేకోదయం కలగడం ఆలస్యమయిందని, ఆయన అన్నారు. సభా కార్యక్రమాలను నిర్వహించడంలో సభలోని అన్ని వర్గాల వారు సభాపతికి సహకరించ గలరని శ్రీ రంగా ఆశాభావం వ్యక్తపరిచారు.

దేశ ఆర్థిక పరిస్థితిపై తీర్మానం ప్రతిపాదించే ముందు ప్రభుత్వం పూర్వాపరాలను బాగా ఆలోచించి ఉండవలసిందని ఆయన వివరించారు. గత రెండు రోజుల్లోను సభ తీవ్రానుభవాలను పొందినదని ఆయన అన్నారు.

పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో సమ్మకం ఉన్నవారు, అవిశ్వాస తీర్మానానికి ప్రాధాన్యం యివ్వాలనే విషయం అవగాహన చేసుకోవాలని శ్రీ రంగా పేర్కొన్నారు. ఈ అంశం ఒత్తిడి చేయబడుతుందని ప్రభుత్వా

(మిగతా 5 వ పేజీలో)

రాష్ట్రంలో పోలీసుల గృహనిర్మాణం

రు 1 కోటి ఋణానికై కేంద్రానికి అభ్యర్థన

హైదరాబాదు, జూలై 27 : వర్తమాన ఆర్థిక సంవత్సరంలో పోలీసుల గృహనిర్మాణ సభకాలకుగాను రు. 1 కోటి ఋణం యివ్వవలసిందని కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరినట్లు తెలుస్తోంది.

రాష్ట్ర హోంమంత్రి మీర్ అహ్మద్ అలీఖాన్ నేడు ఢిల్లీనుంచి తిరిగి వచ్చారు. ఋణపోయం విషయమై ఆయన దేశీయాంగమంత్రి శ్రీ నందాను ఈ శాఖ సహాయమంత్రి శ్రీ పాటిని కలిసికొని, రాష్ట్రంలో పోలీసు గృహనిర్మాణ సభకాల పురోగతిగూర్చి వివరించారు.

క్రిందటి ఏడాది యీ సభకాలకుగాను కేంద్రం రాష్ట్రానికి రు. 12 లక్షలు మంజూరు చేసింది.

రాష్ట్రప్రభుత్వ విజ్ఞప్తిని కేంద్రం శ్రద్ధతో పరిశీలించగలదని శ్రీ పాటి పాటిగా ఇచ్చారని తెలుస్తోంది.

శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్ అజ్మీర్‌కు కూడా వెళ్లి, కేంద్రప్రభుత్వం ఆధ్వర్యాన పడుతున్న తర్గాసంఘం సమావేశంలో పాల్గొన్నారు.

న్యూఢిల్లీ, జూలై 27 : లోక్‌సభ నేడు వాయిదా పడడానికి ముందు కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యవర్గం సమావేశమై, ఆర్థిక పరిస్థితిపై చర్చను వాయిదావేయాలన్న ప్రతిపక్షాల కోర్కెను అంగీకరించాలని నిశ్చయించింది.

ఏడు వామపక్షాల ఎన్నికల పొత్తు

ఢిల్లీలో ఒప్పందంపై సంతకాలు

న్యూఢిల్లీ, జూలై 27:

వచ్చే సాధారణ ఎన్నికలలో పరస్పర పోటీని నివారించే ఉద్దేశంతో ఏడు వామపక్షాలు ఎన్నికల పొత్తును సాధించేందుకు అంగీకరించాయి ఈ మేరకు నేటి సాయంకాలం యీ పార్టీలు ఒక ప్రకటన చేశాయి

అయితే ఎవరికి వారు తమ సొంత ఎన్నికల ప్రణాళికలపైనా, కార్యక్రమాలపైనా ఎన్నికలలో పాల్గొంటారు.

కాంగ్రెస్‌ను పోలర్లు అధికారంనుంచి గెంటివేసేటట్లు, ప్రత్యామ్నాయ ప్రజానురంజకమైన కాంగ్రెసేతర ప్రభుత్వాలను ఏర్పాటు చేయగలమని కూడా యీ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రత్యామ్నాయ ప్రభుత్వాలు అమలు పరచే కార్యక్రమాలను స్థూలంగా రూపొందించడంపై వీరు యిప్పటినుంచీ చర్చలను ప్రారంభిస్తారు.

పై విషయాలను అంగీకరించిన పార్టీలు మితవాద, అతివాద కమ్యూనిస్ట్ పార్టీలు, సంయుక్త సోషలిస్ట్ పార్టీ, రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ, ఫార్వర్డ్ బ్లాక్, మహాగుజరాత్ పరిషత్, భారతీయ సమాజవాది పరిషత్.

ప్రతిపక్షాల ఎన్నికల పొత్తును బహిష్కరించినవాటిలో ప్రజాసోషలిస్ట్ పార్టీ ప్రధానమైనది.

శ్రీయుతులు ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ (అతివాద కమ్యూనిస్ట్), అధికారి (మితవాద కమ్యూనిస్ట్), మధులిమాయే (సంయుక్త సోషలిస్టు) కలసి రూపొందించిన మహాసంధానపై యీ పార్టీలు నేడు అంగీకారానికి వచ్చాయి.

అభివృద్ధి నిరోధక, ప్రజావ్యతిరేక విధానాలతో పరిపాలన సాగిస్తున్న కాంగ్రెస్‌ను వోడించే లక్ష్యంతో యీ పార్టీలు యీ ఒప్పందాన్ని చేసికొన్నట్లు ప్రకటించాయి.

ఒకరి అభ్యర్థులకు మరొకరు మద్దతు యిచ్చే ప్రాతిపదికపై ఎన్నికల ప్రచారాలను సమన్వయం చేసికొనడానికి ప్రయత్నిస్తామనీ, ఈ ఒప్పందంలోని పార్టీలకు తమ తమ అభ్యర్థులకు సంబంధించి, ఒప్పందంలో లేని ఇతర పార్టీలతో సర్దుబాటు చేసికొనే స్వేచ్ఛ ఉన్నదనీ, ఎన్నికల తర్వాత కాంగ్రెసేతర ప్రభుత్వాల ఏర్పాటుకు కృషిచేయగలరనీ కూడా యీ ప్రకటనలో తెలిపారు.

తలనీలాలు వేలం

నెల్లూరుజిల్లా, రాపూరు తాలూకా, పెంచలకోనలో వేంచేసియుండు శ్రీ పెంచల నరసింహస్వామివారి 1966 సం. బ్రహ్మోత్సవంలో మొక్కుబడుల క్రింద వచ్చిన తలనీలాలు 5—8—1966 తేది సాయంత్రం 3 గంటలకు, గూడూరులో దేవస్థానముల ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారి ఆఫీసులో, నెల్లూరు అసిస్టెంటు కలెక్టరు వారి సమక్షములో బహిరంగవేలంలో విక్రయించబడును. ముందుగా రు. 500/— దరావత్తు చెల్లించి పాడుకొనవలెను. వెంట్రుకలు సైజువారి సార్టు చేసియున్నవి.

1 వ రకం	2 అ. పైగా యుండునవి.	60 పా. మొత్తం
2 వ రకం	1 అడుగుపైన 2 అ. లోగా	72 పా. 740పా.
3 వ రకం	1 అడుగు	104 పా.
13 బస్తాలు విడివెంట్రుక		504 పా.

గూడూరు, నెల్లూరు జిల్లా. } ఎ. ఎల్. నరసింహయ్య, దేవస్థానముల ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ఎయిర్ వైస్ మార్షల్ హోదాకు ప్రమోషన్లు పొందిన నైపుణ్యాధికారులు : ఎడమనుంచి కుడికి హెచ్. సి. దివాన్, వి. సిరిహా, టి. ఎస్. విర్క్

వియత్నాం సమస్య :

రష్యాకు శాంతి సభ ఏర్పాటు ఉద్దేశ్యంలేదు

గ్రోమికో ప్రకటన: సభ జరిగినా సోవియెట్ హాజరు కాదని స్పష్టీకరణ

టోక్యో, జూలై 27:

వియత్నాం సంఘర్షణతో సోవియెట్ రష్యాకు నేరుగా సంబంధం లేనందున, శాంతి మహాసభ ఏర్పాటు చేయించాలన్న ఉద్దేశ్యంగాని, జెనీవా సహాసభ ఏర్పాటుకు చొరవ తీసుకోవాలన్న ఉద్దేశ్యంగాని రష్యాకు లేదని, సోవియెట్ విదేశాంగమంత్రి శ్రీ ఆండ్రీ గ్రోమికో నేడిక్కడ జపాన్ ప్రధాని శ్రీ ఇసాకు సాటోతో చెప్పారు

అలాంటి మహాసభ ఏదైనా జరిగినా రష్యా దానికి హాజరుకాదని శ్రీ గ్రోమికో తెలిపారు.

అమెరికా సాగిస్తున్న దురాక్రమణపూరిత చర్యకు వియత్నాంలో ప్రస్తుత పరిస్థితికి కారణమనీ, శాంతిసాధ్యం కావాలంటే అమెరికన్ దళాలు ఉపసంహరింపబడాలనీ ఆయన పునరుద్ఘాటించారు.

ఈ రంగం ఉత్తర వియత్నాం పరిస్థితిని తక్కువగా అంచనావేయరాదని ఆయన చెప్పారు. త్వరగా పోరును విరమింపజేయటం అత్యవసరమనీ, సమస్యతో సంబంధం ఉన్న దేశాలు సమావేశ కావాలనీ ఆయన చెప్పారు.

జపాన్ ప్రధాని అధికార నివాసంలో శ్రీ గ్రోమికో, శ్రీ శాటు నేడు మూడు గంటలపాటు చర్చలు జరిపారు. విదేశాంగ మంత్రులు స్థాయిలో ఉభయదేశాలూ అప్పుడప్పుడూ సమావేశం కావాలని వారిద్దరూ ఒక అంగీకారానికి వచ్చారు. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్‌లలో జపాన్ ఇలాంటి సమావేశాలు ఏడాదికి రెండు చొప్పున జరుపుతున్నది.

ఉభయ దేశాలమధ్య వాణిజ్యం పెంపుదల విషయంలోకూడ శ్రీ గ్రోమికో, శ్రీ శాటో ఒక అంగీకారానికి వచ్చారు. అయితే వియత్నాం విషయంలో ఉభయులూ పరిధిదాటలేదు.

ఆసియా, దూరప్రాచ్యాలలో జపాన్ చిత్తశుద్ధితో, స్వతంత్రంగా నిర్వహిస్తున్న పాత్రను రష్యా గుర్తించిందని శ్రీ గ్రోమికో జపాన్ ప్రధానితో చెప్పినట్లు తెలుస్తున్నది.

అన్ని రంగాలలోను జపాన్, రష్యాలు కలసి పనిచేయాలని సోవియెట్ మనస్తూర్తిగా కోరుతున్నదని శ్రీ గ్రోమికో శ్రీ శాటోతో చెప్పారు.

రాష్ట్రపతి ప్రకటన

సంఘర్షణాత్మాలు ప్రపంచాన్ని చుట్టుముట్టి, అగ్రరాజ్యాలు బకదానితోనొకటి తలపడే పరిస్థితి నిర్మాణకుండా ఉండేందుకు వియత్నాం విషయంలో భారత్ కొన్ని ప్రతిపాదనలు చేసి ఉన్నదని, రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేడుకొట్టాయంలో అన్నారు.

కామరాజ్ కోర్కెనే ఎ. పి. సి. సి సమావేశంలో జాప్యం

మద్రాసు, జూలై 27: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసుసంఘ సమావేశం ఆగస్టు 10, 11 తేదీలలో జరుగాలని సూచించినప్పటికీ కాంగ్రెసు అధ్యక్షుడు అంగీకరించక తాము తూర్పు యూరప్ రాజ్యాలలో పర్యటించి తిరిగివచ్చిన తరువాతనే యీ సమావేశం జరుగాలని చెప్పినట్లు ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు పత్రికా విలేకరులతో చెప్పారు.

ఎన్నికల సంఘంలో పదకొండవ స్థానానికి ఎన్నిక జరిపేందుకు ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాన్ని సమావేశపర్చటంలో జాప్యానికి కారణం తమకు బలం లేదనే అనుమానం వలన కానేకాదని ముఖ్యమంత్రి అన్నారు.

తమకు ఎట్టి అనుమానం అవసరం లేదనీ, ప్రదేశ్ కాంగ్రెసురాష్ట్రశాసన సభాకాంగ్రెసు, ప్రజలమద్దతు తమకు ఉన్నదని ఆయన విశదీకరించారు.

మంత్రివర్గంలోని కొందరి శాఖలు కేవలం పరిపాలనా సౌలభ్యం కొరకే మార్పు చేశాము గాని, మరో వుద్దేశంతో కానేకాదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రత్యర్థివర్గం మంత్రులు 8 మందిలోను కేవలం ఇద్దరి శాఖలను మార్పుచేయటాన్ని బట్టి, తాము శ్రీ సుబ్బారెడ్డిపుండి న్యాయమంటే ముఖ్య శాఖను లీసుకొనకుండా వుండటాన్ని బట్టి తమకు వేరే వుద్దేశం లేనట్లు స్పష్టమౌ

(మిగతా 3 వ పేజీలో)

ప్రభుత్వ సంస్థలలో సంయుక్త మండలులు

పరిశ్రమల నిర్వహణలో - కార్మికులకు భాగస్వామ్యం: అధినేతల సిఫార్సు

న్యూఢిల్లీ, జూలై 27:

పరిశ్రమల నిర్వహణలో కార్మికుల భాగస్వామ్యానికి చేయూత నిచ్చేందుకు, సంయుక్త నిర్వహణ మండలుల ఏర్పాటు కార్యక్రమాన్ని శీఘ్రతరం చేయాలని, కార్మికుల, నిర్వహణాధికారుల సంబంధాలను సమీక్షించేందుకు నేడిక్కడ సమావేశమైన ప్రభుత్వసంస్థల అధినేతలు సిఫార్సు చేశారు.

ప్రస్తుతం 19 ప్రభుత్వ సంస్థలలో మాత్రమే సంయుక్త నిర్వహణ మండలులు పనిచేస్తున్నాయి.

సమావేశానికి అధ్యక్షతవహించిన కేంద్ర కార్మికమంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ పట్టుదల వల్ల అన్ని సంస్థలలోనూ ఈ కార్యక్రమాన్ని తీవ్రతరం చెయ్యాలన్న నిర్ణయం ఆమోదించబడింది. రాష్ట్ర కార్మికమంత్రుల సమావేశం, భారత కార్మిక మహాసభల సంయుక్తంగా ఈ సమావేశం జరిగింది.

పరిశ్రమలలో సంయుక్త నిర్వహణా మండలులు స్థాపించే విషయంలో ప్రభుత్వరంగం ముందడుగువేయాలని శ్రీ జగజ్జీవన్‌రామ్ అన్నారు.

అన్ని ప్రభుత్వ సంస్థలలోనూ ఒకే విధమైన ప్రమోషన్ నిబంధనలు ఉండాలన్న సూత్రాన్ని ఆమోదిస్తూ, సమానా ప్రమోషన్ సూత్రాలను రూపొందించేందుకు ఒక సంఘాన్ని నెలకొల్పాలని సమావేశం నిశ్చయించింది. కొన్ని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలలో అనుసరిస్తున్న ప్రమోషన్ పద్ధతులను గురించి కార్మిక శాఖ సేకరించిన సమాచారం ఈ సూత్రాలను రూపొందించటానికి సార్థక దర్శకత్వం కావాలని సమావేశం నిర్ణయించింది.

అమెరికచేపి.ఎల్.480 నిధుల వినియోగం

రాజ్యసభలో ప్రశ్నల వర్షం

న్యూఢిల్లీ, జూలై 27:

పి. ఎల్ 480 ఒప్పందంకింద తమకు లభించిన నిధులను భారతదేశంలోని అమెరికా రాయబార కార్యాలయం ఎలా ఖర్చు చేస్తున్నదనే విషయమై రాజ్యసభలో నేడు కొంత వాగ్వాదం జరిగింది. ఆర్థికమంత్రి శ్రీ నందా చౌధురీ ప్రసంగిస్తూ తమకు చెందిన నిధులను అమెరికా ఏవిధంగానైనా ఖర్చుపెట్టుకోనవచ్చునని పేర్కొన్నారు.

పి. ఎల్. 480 ఒప్పందం ప్రకారం భారత్‌లో లభించిన నిధులను బర్మా, నేపాల్ దేశాలకు అమెరికా యిస్తున్నదనీ, యిది విదేశీ ధనం బదలాయింపుకాదా అని శ్రీ నైశంపాయన్ అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థికమంత్రిసమాధానంచెబుతూ అమెరికాకు చెందిన నిధులను వారి యిష్టం వచ్చినట్లు ఖర్చు పెట్టుకొనవచ్చుననీ, భారత్ దానిని నిరోధించజాలదని సమాధానం చెప్పారు.

అమెరికా రాయబారకార్యాలయానికి అందజేసిన నిధులు వారి యిష్టం వచ్చినట్లు యితర దేశాలకు బదిలీ చేయవచ్చునని ఆర్థికమంత్రి అభిప్రాయపడినా అని ఆర్థికవేత్త, నామినేటెడ్ సభ్యుడు అయిన శ్రీ డి. ఆర్. గాడ్గిల్ ప్రశ్నించారు.

తమకు తెలిసినంతవరకు యీ నిధులను అమెరికా రాయబారకార్యాలయం భారతదేశంలోనే ఖర్చు చేసిందని, యితర దేశాలకు సంపజేలేదని, శ్రీ గాడ్గిల్‌కు మరికొంత సమాచారం అవసరమైతే తాను పత్రాలను పరిశీలించి అందచేయగలనని శ్రీ చౌధురి చెప్పారు.

ఏ నిధులనైనా యితర దేశాలకు బదిలీ చేయాలంటే అమెరికా రాయబారకార్యాలయం భారతప్రభుత్వ అనుమతి తీసుకొనవలసిన అవసరం లేదా అని శ్రీ గాడ్గిల్ ప్రశ్నించారు. శ్రీ గాడ్గిల్ ఆర్థికవేత్తఅనీ, ఆయనకు యీ విషయాలు తెలుకంటే ఎక్కువగా తెలుసునని

మిగతా 2 వ పేజీలో)

ఐక్యరాజ్యసమితి అధ్యక్షపదవి

ఆఫ్ఘన్ ప్రతినిధి ఎన్నికయ్యే సూచన

ఐక్యరాజ్యసమితి, జూలై 27 : సెప్టెంబర్ 20వ తేదీన ప్రారంభంకానున్న ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం అధ్యక్షపదవికి ఆఫ్ఘనిస్థాన్‌కు చెందిన అబ్దుల్ రహమాన్‌పజవాక్ ఒక్కరే అభ్యర్థిగా ఉన్నారు.

అధ్యక్ష పదవి బహుళోక్త ప్రాతిపదికపై మారుతూ ఉంటుంది. ఈ సంవత్సరం ఆసియా వంతు. సమితి నిబంధనావళిపై అధ్యక్షునికిమాత్రమే ఉన్నతమైన అధికారాలు ఉంటాయి.

సమావేశంలో 90 అంశాలు చర్చింపబడతాయని సమితి నేడు ప్రకటించింది.

ప్రతి ఏడూ చర్చకు వచ్చే నిరాయుధీకరణ కొరియా, జాతివివక్షత, నైజీరియా ఆఫ్రికా, అణుధూళి ప్రభావాలు ఈ అంశాలలో ఉన్నాయి.

చీఫ్ జస్టిస్‌గా జగన్‌మోహనరెడ్డి ప్రమాణ స్వీకారం

హైదరాబాదు, జూలై 27 : ఆంధ్రప్రదేశ్ చీఫ్ జస్టిస్‌గా జస్టిస్ శ్రీ పి. జగన్మోహనరెడ్డి నేడు ప్రమాణ స్వీకారం చేశారు.

గవర్నర్ శ్రీ పట్టంతానుపిల్లై కేరళలో పుట్టినందున జస్టిస్ జగన్మోహనరెడ్డి ప్రమాణస్వీకారోత్సవం చేయించారు.

పలువురు మంత్రులు, హైకోర్టు జడ్జీలు హాజరయ్యారు.

ఢిల్లీ యాత్రపై సిండికేట్ ప్రతినిధుల ఆర్భాటం

అధికార వర్గం ప్రతినిధి వ్యాఖ్య

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 27 : [illegible] పాత్రమైన తమ ఢిల్లీ యాత్రను [illegible] యాత్రగా సిండికేట్ వార్తాహరులు [illegible] వర్ణించుకోవటంలో ఆశ్చర్యపడవలసిన [illegible] లేదనీ, ఐదు లేక మెరుకంజ [illegible] మారూ చెప్పారని, కామరాజు సలహా [illegible] అసలగా దొరికిందనీ అధికారవర్గ [illegible] ఒకరు శ్రీ పిడతల రంగారెడ్డి, శ్రీ [illegible] పట్టాభిరామారావు, సిండికేట్ వార్తా [illegible] జరిపిన గోష్ఠిపై వ్యాఖ్యానిస్తూ [illegible]

ఆయన ఇంకా ఇలా అన్నారు [illegible] రెడ్డి వర్గానికి చెందిన [illegible] మంత్రులు, శాసనసభ్యులు, రాష్ట్ర [illegible] బోతున్నారని పెద్ద ఆర్భాటంగా ప్రచారం రాష్ట్రంలో నిప్పుకి కమైన పరిపాలన [illegible] వారికి ముఖ్యమంత్రి శాఖలను మార్చకారం కలిగివున్నారు. ఈ సంఘటన [illegible] అధ్యక్షులేగాక శ్రీ సంజీవరెడ్డిగారు [illegible] బట్టుకోక తప్పలేదు. అవలు రాజీనామా [illegible] ఉన్న అధికారం పాతుదేమోనని [illegible] వెంటనే ఎక్కడ అంగీకరించుకుంటారో [illegible] వారికి భయం లేకపోలేదు. కాంగ్రెస్ [illegible] క్కుం సంపాదనకు అసరాగా [illegible] బల ప్రదర్శనం ఇప్పటికే [illegible] న్నారు. ఈ వివాదంలోకి ఆసమర్థ [illegible] క్షులను, సభాపతినికూడా [illegible] సంజీవరెడ్డి వర్గానికి చెందిన [illegible]

మిగతా 2 వ పేజీలో



అధిక వరదల వల్ల బుడమేరు పొంగి, విజయవాడ—ఏలూరురోడ్డుమీద, కేసరపల్లి సమీపంలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడినదృశ్యం

చక్కని చూపుకు మా లాంపు
స్పష్టము, ప్రకాశము, నిలకడగల వెలుగునకు, బెంగాల్ లాంపులకంటె మంచివి వేరే లేవు. మా లాంపులన్నీ, మీరు వెచ్చించేడబ్బుకు ప్రతిఫలం ఎక్కువకాలం పని [illegible] తయారు చేయబడినవి.
దేశ ఉత్పత్తుల్లోకి [illegible]
బెంగా[illegible]
ఎల్లప్పుడు వా[illegible]
ఆంధ్రప్రదేశ్‌కు సోల్ ఏజెంట్లు
మెసర్స్ జి. ఎ. పరశురాం అండ్ [illegible]
"బెంగాల్ హౌస్", నిలోఫర్ హాస్పిటల్‌రోడ్డు, లక్డీకాపూల్,
BENGAL

"పోస్టాల్ మూవీస్" వారు నిర్మించిన పౌరాణిక చిత్రములో నటించుటకు ఇటీవల జాతీయ నటుల ఎన్నికల సందర్భములో శ్రీ B. ప్రకాశరావు (విజయనగరం) గారిని కథానాయకుని పాత్రకు ఎన్నుకొనిరి.

కావలెను

1. పొజిషన్ స్టడీస్ బి. యిడి. 2. గ్రేడు II హిందీ పండిత్. దరఖాస్తు పత్రాలు గుంటూరు డి. ఇ. ఒ. కు పంపవలెను. దరఖాస్తులు 1—8—1966 లోగా కరస్పాండెంట్‌కు పంపవలెను. 2—8—66 తేదీన విద్యాలయ కార్యాలయమున సా. 3 గంటలకు ఇంటర్వ్యూ జరుగును. కరస్పాండెంట్, K. C. హైస్కూల్, కొత్తరెడ్డిపాలెం, వయా చేబ్రోలు, గుంటూరు జిల్లా.

కావలెను

టెలిఫోన్ ఆపరేటర్లు, టెలిగ్రఫిస్టులు, సిగ్నల్సు, ఫైర్‌మెన్ ఆపరేటర్ల ఉద్యోగములకు ట్రెయినింగ్ ఇవ్వబడును. పూర్తి వివరములకు విద్యార్థులు తెలుపుచూ 25 పైసలు పంపుడు. ఇన్‌స్టిట్యూట్‌ఆఫ్ టెలిటెక్నాలజీ (Regd. & Recognised) స్టేడియంరోడ్, రాజమండ్రి-2

అల్లోపతి మెడికల్ గైడ్స్

డా.S.S. రాజాచౌదరిగారి తెలుగు అనువాదాలు:
1. అల్లోపతి వైద్య చింతామణి 7.50
2. అల్లోపతి ఇంజక్షన్ రిఫరెన్స్‌గైడ్ 7.50
3. అల్లోపతి మెడికల్ మిర్రర్ 7.50
4. అల్లోపతి టేబిలెట్స్ కేప్‌సల్స్ టానిక్స్ & అయింట్‌మెంట్ రిఫరెన్స్‌గైడ్ 7.50
5. అల్లోపతి&ఇండిజినస్‌మెడికల్ గైడ్ 6.00
శాశ్వతస్థితి తమ్మారావు & సన్స్ పబ్లిషర్స్ ఆంధ్ర బుక్ డిపో (స్థా. 1882) రాజమండ్రి.

తిరుపతి మునిసిపాలిటీ

టెండరు నోటీసు

తిరుపతిలోని మునిసిపల్ ఆల్లోపతిక్ డిస్పెన్సరీకి మందులు సప్లయిచేయుటకు సీలు చేసిన టెండర్లు కోరబడుచున్నవి. టెండరు డాక్యుమెంట్లకై, మునిసిపల్ ఖజానాలో రు. 2/— చెల్లించి మునిసిపల్‌ఆఫీసులో పొందవచ్చును. టెండరర్లతో పాటు టెండరు డిపాజిట్ రు. 150/—జతచేసి పంపవలెను. టెండర్లు తేది 3—8—1966 సా. 4—00 గంటలకుగాని లేక అంతకు ముందుగా సెక్రటరీ వారికి గాని లేక అతనినే అధికారము పొందిన వారికైగాని చేరునట్లు పంపవలెను. మరియు అదే దినము సాయంత్రము 4—30 గంటలకు టెండర్లు తెరువబడును.
హెచ్. రంగారావు, సెక్రటరీ, తిరుపతి, మునిసిపాలిటీ.
తిరుపతి, 20 జూలై '66.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పశుసంవర్ధక శాఖ
(ఇరిగేషన్)
టెండరు నోటీసు

దిగువ నుదహరించిన పనులకు సీలు చేయబడిన P.W.D.Reg.'A' క్లాసు కంట్రాక్టర్లు తత్సమానమైన పేరుగలకంపెనీల నిర్ణీత ఫారములో కోరబడుచున్నారు. కంట్రాక్టర్లు తమ టెండర్లను కండిషనింగ్ ఇంజనీరు, వాల్తేరు సర్కిల్, నం. 2వారికి 30—8—66 తేదీన సా. లోగా అందునట్లుగా పంపవలెను. టెండర్లు అదే రోజున సా. 4—30 గంటలకు తెరువబడును. టెండరుదారుల్లు లేక వారి ప్రతినిధులు సమక్షములో తెరువబడును.
పనులు పరిశీలించిన టెండరు పత్రములను మాపరం టెండింగు ఇంజనీరు వారి కార్యాలయమునుండి పనివేళలు వేళలలో 8—రోజు... పనిదినాలు రూ. 30—8—66 ప్రతి పనికి రూ. 10—20 పైసలు చెల్లించి ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు, రిజర్వాయరు డివిజను, విజయనగరం వారిద్వారా పొందవచ్చును. P.W.III O. R. నమూనా టెండరు పత్రములను పొందవచ్చును. మరియు సొమ్ము ఎట్టి పరిస్థితులలోనూ వాపసు ఇవ్వబడదు.
పనులు: విశాఖపట్టణము జిల్లా పాడేరు తాలూకా తాటిపూడి గ్రామం వద్ద తాటిపూడి రిజర్వాయరు నిర్మాణము కట్టకట్టు 0.0 నుండి 1250 అడుగుల మధ్య 282 అడుగుల నుండి 307 3వ లైను వరకు.
టెండరు డిపాజిట్టు : రు. 9,000/—
సెక్యూరిటీ డిపాజిట్టు : రు. 9,000/—
పని పూర్తి చేయవలసిన కాలము: 4 నెలలు
టెండరు పేరు: యల్. ఎస్. కంట్రాక్టు.
(సం.) జి. సుబ్బారావు.
మాపరం టెండింగు ఇంజనీరు,
పి. డబ్ల్యు. డి.,
విశాఖపట్టణం—2.

అమెరికా ప్రాబల్యం ఎన్నటికీ హెచ్చుదు

భారత్ అమెరికా విద్యాసంస్థ ఏర్పాటుపై చాగ్లా హామీ

న్యూఢిల్లీ, జూలై 27: భారత్ వ్యతిరేక విధానాన్ని అమలు జరుపుటానికి గాని, వ్యాప్తి చేయటానికిగాని భారత—అమెరికా విద్యాసంస్థను అనుమతించటం జరుగదని నేడు లోక్‌సభలో విద్యామంత్రి శ్రీ చాగ్లా హామీ యిచ్చారు.

భారతీయ సాంస్కృతిక జీవితంలోగాని, సాధారణ జీవితంలోగాని, అమెరికన్ పలుకుబడికి అవకాశం యివ్వటం జరుగదని కూడ శ్రీ చాగ్లా ఉద్ఘాటించారు.

ఈ సంస్థ ఆధిపత్యం నిర్వహణ భారతప్రభుత్వం చేతిలోనేవుంటాయా అని శ్రీ ఎస్. ఎస్. ద్వివేదీ ప్రశ్నించారు.

భారత్—అమెరికన్ విద్యాసంస్థ ఏర్పాటు జరిగిన తరువాత దానిలో భారత్ అభిప్రాయానికే ప్రాధాన్యత ఉంటుందని తాము సభవారికి హామీ యివ్వగలమని కేంద్ర విద్యామంత్రి పేర్కొన్నారు.

ఈ సంస్థ ఏర్పాటువలన ఆర్థికరంగంలోనూ, రాజకీయరంగంలోను అమెరికా ప్రాబల్యం హెచ్చు అవుతుందని జేశంలో అనేకులు అభిప్రాయపడుతున్న దృష్ట్యా యీ ప్రతిపాదన ఉపసంహరణ జరుగాలని ప్రభుత్వం భావిస్తున్నదా అని శ్రీ అనందన్ నంబియార్ అడిగారు.

ఈ సంస్థ ఏర్పాటువలన అమెరికా ప్రాబల్యంపెచ్చుతుందనే అభిప్రాయం ప్రజలలో లేదనే తాము నమ్ముతున్నట్లు శ్రీ చాగ్లా చెప్పారు.

విశ్వవిద్యాలయం అధ్యాపకులు యీ సంస్థ ఏర్పాటువట్ల వైముఖ్యంతో ఉన్నారా అని శ్రీ నంబియార్ ప్రశ్నించారు. తాము జరిపిన సమావేశాలలో యీ సంస్థ రూపకల్పనగురించి కొంత విమర్శవచ్చినా, మొత్తంపైన వ్యతిరేకభావం కనబడలేదని శ్రీ చాగ్లా వివరించారు.

హవానా, జూలై 27 : సామ్రాజ్యవాదులతో పోరాటానికై కోరినంతనే విలక్షణాంకు క్యూబా సైనిక దళాలను పంపగలదని ప్రధాని కాస్ట్రో నేడు ప్రకటించారు.



శ్రీ పి. ఎ. జి. రాజు నూజివీడులో కాలేజీకి ప్రారంభోత్సవం చేశారు. చిత్రంలో వారి ప్రక్కన మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు, వారి కుడి ప్రక్కన డా. జ్ఞానానందస్వామి, కాలేజీ ప్రధానాచార్యులు శ్రీ ఎ. త్యాగరాజు నూతనాచార్యులు వున్నారు.

కేంద్ర ఉద్యోగులకు తాత్కాలిక సహాయం

డి. ఎ. సంఘం సిఫార్సుచేస్తే పరిశీలన : సచీన్ ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 27 : కేంద్ర ప్రభుత్వోద్యోగుల కరువుభత్యం గురించి విచారణకై నియమింపబడిన సంఘం తాత్కాలిక సహాయం విషయమై ఏవైనా సిఫార్సులు చేస్తే వాటిని గురించి కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా పరిశీలించ గలదని ఆర్థిక మంత్రి శ్రీ సచీన్ చౌధురి నేడు రాజ్య సభలో శ్రీ ముల్కా గోవిందరెడ్డి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

విచారణ సంఘం ట్రిబ్యునల్ వంటిది కాదు కాబట్టి తాత్కాలిక సహాయం విషయమై ఎట్టి నిర్ణయం చేయజాలదని ఆయన పేర్కొన్నారు.

మరో ప్రశ్నకు ఆయన సమాధానం చెబుతూ కేంద్ర ప్రభుత్వోద్యోగుల వేతన స్థంభన అమలు జరుగుటం జరుగదని అన్నారు.

న్యూయార్క్ వస్తుమార్కెట్

	న్యూయార్క్, జూలై 27
ప్రారంభ ధర	22 25
ముగింపు ధర	22.25

సాంస్కృతికపథకాలకు ఇంకా హెచ్చువ్యయం

నూజివీడు కళాశాల ప్రారంభోత్సవ సభలో మంత్రి శ్రీ పి. వి. జి. రాజు సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

నూజివీడు, జూలై 27: రాష్ట్రంలో సాంస్కృతిక వికాసానికి ఒక లక్ష రూపాయలుమాత్రమే ఖర్చు పెడుతున్నాం. లక్ష రూపాయలు ఖర్చుతో ఏమి సాధించగలం. కనీసం ఒక కోటి రూపాయిలైనా ఖర్చుచేయాలి'' అని యీ ఉదయం లుక్కడ 'ధర్మ అప్పారావు కాలేజి'కి ప్రారంభోత్సవం చేస్తూ ఆంధ్రప్రభుత్వ సాంస్కృతిక శాఖ నూత్యులు, ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రాధాన్యలర్ శ్రీ పి. వి. జి. రాజు తమ ప్రసంగంలో ప్రకటించారు.

శ్రీ పి. వి.జి. రాజు తమ ప్రసంగం ఇలా అన్నారు:

''విద్య అభివృద్ధి వెంటలేనిగాని దేశం అభివృద్ధి చెందదు. ఆంధ్రప్రదేశ్‌లో విద్యకు ఖర్చు పెడుతున్నది కూడా తక్కువే. విద్యావ్యాప్తికి మనం అందరం బాగా దోహదం చేయాలి. ఈ కళాశాలయిక్కడ ప్రారంభమయినందుకు సంతోషం''.

శ్రీ రాజావేంకటక సమారవరసింహ అప్పారావు బహద్దరు భవనంలో జ్యోతిని వెలిగించి శ్రీ పి. వి. జి. రాజు లాంచనంగా ధర్మ అప్పారావుకాలేజికి ప్రారంభోత్సవం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎర్రోజు మాధవాచార్యులు వేదోక్తంగా మంత్రపూత పూజా కార్యక్రమం నిర్వహించారు.

ఈ ప్రారంభోత్సవానికి ప్రముఖులు విచ్చేశారు. ఆంధ్ర ప్రభుత్వ మద్యనిషేధశాఖా మాత్యులు శ్రీ వేణుగోపరంయ్య అప్పారావు అధ్యక్షత వహించిన యీ ప్రారంభోత్సవ సభ శ్రీ ఎన్. ఆర్. ఆర్. జిల్లా పరిషత్‌బహుజార్డ పాటశాలలో జరిగింది. ఆంధ్ర విశ్వవిద్యాలయ అణుశాస్త్ర శాఖాధిపతి డా. జ్ఞానానందస్వామి, ఏలూరు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ డి. ఎన్. సుబ్రహ్మణ్యం(ఎ. ఎల్. పి.) అగ్రిపదూద న్యాయవివారణ కమిషన్ శ్రీ పి. జగన్నాథాచారి, ఎన్. వీరయ్యచౌధరి (డి. ఇ. ఒ.) మొదలగువారు హాజరైనారు.

శ్రీ ఎర్రోజుమాధవాచారి స్వాగతం చెప్పుతూ కళాశాల చరిత్రను వివరించారు. ఈ కళాశాల నెలకొల్పాలని 70 సంవత్సరములు నాడే శ్రీ రాజా ధర్మఅప్పారావు ఒక మరణశాసనం ఏర్పాటుచేశారని, దాన్ని 1936 లో రాజావెంకట్రాద్రి అప్పారావు అమలు చేశారని, అయితే అది నూజివీడులో కాక విజయవాడలో ఎన్. ఆర్. ఆర్. కళాశాలగా రూపొందిందని, దానికి 10 లక్షల రూపాయలు ఖర్చు చేశారని వివరించారు. తరువాత వుయ్యూర్‌కుమారరాజా శ్రీ ఎం. ఆర్. అప్పారావు తమ 20 సంవత్సరాల ఆంధ్ర విశ్వవిద్యాలయ సిండికేట్ సభ్యత్వ అనుభవం, కొన్నాళ్లు ఉపాధ్యక్షులుగా వ్యవహరించిన అనుభవం పురస్కరించుకొని యిక్కడ కళాశాల స్థాపించాలని త్రివిక్రమ చేశారని వారి కృషిఫలితంగా 2 లక్షల 40 వేల రూపాయల నిధి డిపాజిట్ చేయబడిందని తెలియజేశారు. తుమ్మూరు, గన్నవరం, నూజివీడు తాలూకాలకేకాక పశ్చిమగోదావరి జిల్లాలోని కొన్ని ప్రాంతాలకు కూడా యీకళాశాల ఎంతో ఉపకరించగలదని పేర్కొని, యీ కళాశాల నిర్వహించటానికి ఎలమర్రు జమీందారు తమ భవనాలను యిచ్చారని, మీర్జాపూర్ జమీందార్, సూరవరం రాజా భవనాలు కూడ యీ కళాశాలకు యిదేవుగా వినియోగపడేందుకు వారు అంగీకరించారని ప్రకటించారు.

స్వామి జ్ఞానానంద ప్రసంగిస్తూ కళాశాలలో ఆర్ట్స్‌కాక వున్నత శాస్త్ర పరిజ్ఞానం బోధ చేయటం అవసరం అన్నారు.

కళలు, మతం, తత్వజ్ఞానం మనిషికి ఒక చెయ్యి అయితే శాస్త్రజ్ఞానం, సాంకేతిక పరిజ్ఞానం మరొక చెయ్యివంటిది అని, యీ రెండు చేతులు ప్రతివ్యక్తికి అవసరమని స్పష్టం చేశారు. అయితే శాస్త్రవిజ్ఞానపు మీద ఒక అపవాదు ఉందని శాస్త్ర విజ్ఞానం నాగరికతను, మానవ జాతిని నాశనం చేస్తుందని విమర్శ బహుళ ప్రచారంలో ఉందని దానికి సమాధానంగా శాస్త్ర విజ్ఞానం నాశనం చేయటం లేదని శాస్త్ర విజ్ఞాన ఫలితంగా సాధింపబడిన శక్తిని రాజకీయవేత్త స్వార్థంతో దుర్వినియోగం చేసి మానవ సమాజాన్ని నాశనం చేస్తున్నాడని విశదం చేశారు.

శ్రీ ఎం. ఆర్. అప్పారావు తమ ప్రసంగంలో బొగ్గు, కుమురు, పెట్రోలు, విద్యుచ్ఛక్తి యుగం గడిచిందని, యిక అణుశక్తి యుగం ప్రారంభ మయిందన్నారు. అణుశక్తి ద్వారా విద్యుచ్ఛక్తి తయారు చేయాలని, అణుశక్తిని మానవ సమాజశ్రేయస్సుకు వినియోగించుకోవాలని ఉద్బోధించారు. ఈకళాశాల అభివృద్ధికి ఒక రాఫిల్ నిర్వహించ సంకల్పించబడింది ఏ ఒక్కరి పేర్ల పెత్తం మీద ఆధారపడకుండా రూపాయి టిక్కెట్టుతో కళాశాలనిధి సమకూర్చుతలపెట్టాం అని ప్రకటించారు. భారతదేశ పూర్వపు టవున్నత్యాన్ని మనం మరల సాధించాలి అని' అట్టి కృషిలో యీ కళాశాల యదోచితంగా సేవ చేయగలదని ఆశించారు.

శ్రీ జ్ఞానానందస్వామి తమ ప్రసంగంలో అన్న పూర్ణ అయిన భారతదేశం యితర దేశాల నుండి ఆహారం దిగుమతి చేసుకోటం అవమానకరం అని' యితర దేశాలమీద ఆధారపడటం దేశ ప్రజలకు కళంకం అన్నారు. అందువల్ల శాస్త్రవిజ్ఞానం, సాంకేతిక పరిజ్ఞానం దేశంలో ఎంతైనా వ్యాపించాల్సిన అవసరం వుందని నిరూపించారు.

శ్రీ మృత్యుంజయశర్మ ప్రార్థనతో కార్యక్రమం ప్రారంభం అయింది. శ్రీయుతులు రామాచారి, అయ్యగారి వీరభద్రరావు, పి. సీతారామరాజు ఆశీస్సద్యాలు బహూకరించారు. శ్రీయుతులు డి. ఎన్. సుబ్రహ్మణ్యం, ఎన్. వీరయ్యచౌదరి, పి. జగన్నాథాచారి, నటరాజు (జిల్లామున్సబు) డా. వెంకటేశ్వరరావు, వి. వి. ఆర్. వై. నరసింహారావు ఎం. శరణ్యాచార్యులు కొండూరి వీరరాఘవాచార్యులు, ఆళ్ల అప్పారావు, డి. వి. అప్పారావు, ఇనాయత్‌అలిగారలు ప్రసంగిస్తూ కళాశాల అభివృద్ధికి తమ శుభాకాంక్షల నందచేశారు.

వరదలవల్ల రు. 21 కోట్లు నష్టం

లోక్‌సభలో శ్రీ ఫక్రుద్దీన్ ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 27 : ఈ సంవత్సరం జూలైవరకూ వరదలమూలంగా దేశంలో ఏటంటలకూ, గృహాలకూ ప్రజా వినియోగం కోసం ఏర్పడిన అనేక రకాల ఆస్తులకు కలిగిన నష్టం మొత్తము రు. 21.13 కోట్లు ఉంటుందని అంచనావేయబడినట్లు నేడు లోక్‌సభలో కేంద్ర నీటిపారుదలమంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ సమర్పించిన ప్రకటన తెలియజేసింది.

6934 గ్రామాలు మొత్తము దెబ్బతిన్నవనీ, ఆ గ్రామాలకు చెందిన 41.37 లక్షల మంది ప్రజలు నిదుపటకు సరి అయ్యారనీ, 32 లక్షల ఎకరాలకు నష్టం జరిగిందనీ, శ్రీ అహమ్మద్ వివరించారు.

దేశం, ''ఇంకా వరదల కాలం సగంలోనే'' ఉన్నదని అంటూ, ఈ సంవత్సరం ఇంకా వరదలను తట్టుకోవలసిన అవసరము కలగవచ్చని అన్నారు.

—:o:—

రాష్ట్రానికి రాజకీయాలు

శ్రీ పి. వి. జి రాజు ఆశ్చర్యం

(''ఆంధ్రపత్రిక'' ప్రతినిధి)

నూజివీడు, జూలై 27: నూజివీడు కళాశాల ప్రారంభోత్సవ సందర్భంలో శ్రీ పి. వి. జి. రాజు రాష్ట్ర రాజకీయాలపై వ్యాఖ్యానిస్తూ ''మనం దేనికి పోట్ పడుతున్నామో అర్థంకావటంలేదు. శ్రీయుతులు సంజీవరెడ్డి, సంజీవయ్య, రఘురామయ్య, బ్రహ్మానందరెడ్డి అందరు కలసి సమైక్యంగా రాష్ట్రాభివృద్ధికి కృషి చేయాలి అని నేను చెపుతున్నాను. ఆత్మత్యంవల్లనే కాంగ్రెసు సంస్థ పటిష్టం అవుతుందని, సమైక్య కృషివల్లనే రాష్ట్రం అభివృద్ధి చెందగలదనినాదృఢవిశ్వాసం. అందరూ కలసి పని చేయగలరనే నా ఆశ. అయితే నా ఆశ ఎంతవరకు ఫలించగలదో చెప్పలేను'' అన్నారు.

(మిగతా 5 వ పేజీలో)

భూతలింగంపైఆరోపణ రాజ్యసభలో రూలింగ్

క్వెశ్చన్ కమిటీ క్షేపణల దృష్ట్యా బ్రస్సెల్స్ పంపమని హామీ

న్యూఢిల్లీ, జూలై 27 : కేంద్ర ఇనుము, ఉక్కు మంత్రిత్వ శాఖ మాజీ కార్యదర్శి శ్రీ భూతలింగం పై వచ్చిన ఆరోపణలన్నీ 'పరిష్కారం' అయ్యేవరకు, ఆ అధికారిని మరొక పదవిలో నియమించే ప్రశ్నే తలఎత్తరాదని రాజ్యసభ అధ్యక్షులు డాక్టర్ జాకీర్ హుస్సేన్ నేడు రూలింగ్ యిచ్చారు.

ఇనుము, ఉక్కు మంత్రిత్వశాఖ మాజీ కార్యదర్శిని బ్రస్సెల్స్‌లో భారత రాయబారిగా నియమించరాదని, సభలోని మెజారిటీ సభ్యులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అంతకు ముందు ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి మాట్లాడుతూ, పబ్లిక్‌అకౌంట్స్ కమిటీ తన నివేదికలో శ్రీ భూతలింగం విషయమై పేర్కొన్న ''ఆక్షేపణల'' పరిష్కారం అయ్యేవరకూ ఆ అధికారిని బ్రస్సెల్స్‌కు పంపడం జరుగబోదని స్పష్టం చేశారు.

కమిటీ సమర్పించిన 50 వ నివేదికపై ఉక్కుమంత్రిత్వశాఖ తన అభిప్రాయాలను ఆ కమిటీకి తెలియజేసినదని, కమిటీనుంచి సమాధానం రాగలదని తాము భావిస్తున్నామని, సమాధానం అందిన వెంటనే చర్యను తీసుకుంటామని ఆమె తెలిపారు.

రాజ్యసభలో 107 మంది సభ్యులు ప్రతిపాదించిన సావధాన తీర్మానం పై 50 నిముషాలపాటు జరిగిన చర్చలో పాల్గొన్న వారందరూ, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ పేర్కొన్న విధంగా దర్యాప్తు సంఘాన్ని నియమించాలని, శ్రీ భూతలింగంను బ్రస్సెల్స్‌కు పంపించరాదనిపట్టుబట్టారు.

రాజ్యసభలోని మొత్తం సభ్యులలో దాదాపు సగంమంది ఇలా బహిరంగాన్ని ప్రతిపాదించటం, ఆ సభ చరిత్రలో ఇది వరకెన్నడూ జరుగలేదు.

శ్రీ భూతలింగంపై వచ్చిన ''ఆక్షేపణల''పై ఉక్కు మంత్రిత్వశాఖ అభిప్రాయాలను ఆకౌంట్స్ కమిటీ అభిప్రాయంకోసం తిరిగి పంపకముందే వాటిని ఎర్రకుమంత్రి శ్రీ శచీన్ చౌధురి వెల్లడించడంలోగల ఉచితానుచితాలను ప్రశ్నిస్తూ సభ్యులు ఇందుకు తమ అభ్యంతరాన్ని తెలిపారు.

శ్రీ చౌధురి సభా హక్కులకు భంగం కల్గించారని, పార్లమెంటరీ సంప్రదాయాన్ని ధిక్కరించారని, లోక్‌సభలో స్పష్టం చేసివున్న రూలింగ్‌ను ఉల్లంఘించారని కాంగ్రెస్ సభ్యులు, ప్రతిపక్షసభ్యులు ముక్తకంఠంతో ఆరోపించారు.

శ్రీ చౌధురి రాజీనామా యివ్వాలని శ్రీ భూపేష్ గుప్తా (కమ్యూనిస్టు) పట్టుబట్టారు. ప్రస్తుత వ్యవహారంలో ఇరుక్కొన్న అధికారికిఅండగా నిలవడానికి సభలోని అధికారపక్షం నిరాకరించింది.

లోక్‌సభ అల్లరపై రేడియో ప్రసంగం

భూపేష్‌గుప్తా తీవ్ర అధిక్షేపణ

న్యూఢిల్లీ, జూలై 27 : జూలై 25వ తేదీన లోక్‌సభనుంచి ఇరువురు సోషలిస్టు సభ్యులను బలవంతంగా ఎత్తుకుని బయటికి తీసుకుపోయిన సంఘటనపై, సభ్యుడు శ్రీ జి. రామచంద్రన్ నిస్పర్తి రేడియోలో ప్రసంగించటంపై, కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ భూపేశ్‌గుప్తా నేడు లోక్‌సభలో అధిక్షేపణ తెలిపారు.

బలవంతంగా ఎత్తుకుపోబడిన శ్రీ రాజనారాయణను, తమనుకూడా ఈ విషయంపై రేడియోలో ప్రసంగించివ్వాలని కోరారు.

సభా కార్యక్రమంలో వివాదాస్పదమైన ఒక అంశంపై ప్రసంగానికి ఆకాశవాణి ఒక సభ్యుని ఆహ్వానించటం ఆశ్చర్యకరంగా ఉన్నదని ఆయన అన్నారు.

శ్రీయుతులు ముల్కా గోవిందరెడ్డి, బి. కె.పి. సిన్హా, శ్రీ గుప్తా అభ్యంతరముతో ఏకీభవించారు.

సమాచార శాఖామంత్రి సభకు వచ్చే వరకూ ఈ విషయంపై చర్చ వాయిదావేయాలని, నీటిపారుదలశాఖామంత్రి శ్రీ ఫక్రుద్దీన్‌అలీ అహమ్మద్ అన్నారు.

దిగుమతి చేసిన పుస్తకాలు

సహకార సంఘాలద్వారా అమ్మకం: ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, జూలై 27 : సహకార సంఘాల ద్వారా దిగుమతి చేసుకున్న పుస్తకాల వ్యాపారం జరిపించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పాఠ్య పుస్తకాలను, సాంకేతిక విషయాలపై పుస్తకాలను విద్యార్థులకు సమంజసమైన ధరలకు లభింపజేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం గైకొన్నది.

ఈ ఏడాది 5 లక్షల రూపాయల విలువైన పుస్తకాలను నేరుగా దిగుమతిచేసుకొనటానికి డిపార్టుమెంటల్ స్టోర్సులకు,టోకు సహకార స్టోర్సులకు లైసెన్సులు మంజూరు చేయడానికి ప్రభుత్వం ఆగీకరించింది. దిగుమతి చేసుకున్న పుస్తకాలలో అధిక భాగం న్యూఢిల్లీలోని 'సూపర్‌బజార్'లో అమ్మబడతాయి. కొన్ని పుస్తకాలు, విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో ఉన్న సహకార స్టోర్సులకు అందజేయబడతాయి.

మందులు, రబ్బర్‌తో తయారైనవి సర్వనిరోధకసాధనాలు, కళాకారులకుంచెలు, శ్రవణ సాధనాలు మొదలైనవి ఈ ఏడాది అయిదు లక్షల రూపాయల విలువైనవి దిగుమతి చేసుకొనటానికి సహకారసంఘాలకు ప్రభుత్వం అనుమతిస్తుంది. పుస్తకాలవలెనే, వాటినికూడా డిపార్టుమెంటల్ స్టోర్సులు, సహకార స్టోర్సుల ద్వారా అమ్మబడతాయి.

పత్రికలు మానవ సేవ చేయాలి

—రాష్ట్రపతి రాధాకృష్ణన్

కొట్టాయం, జూలై 27—పత్రికలు నిజానికి కట్టుబడి, మానవ సేవ చేయాలని, అబద్ధాలను, అవక పతకంను ప్రాయకూడని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నే డిక్కడ అన్నారు.

ఆయన కేరళలో పర్యటిస్తున్న రెండవ రోజు నే డిక్కడ మళయాళ మనోరమ ప్లాటినమ్ జూబిలీ ఉత్సవాలను ప్రారంభించడానికి ప్రత్యేక రైలులో వచ్చారు.

''మన పెద్ద శత్రువులు లోపలనే ఎక్కువగా వున్నారు. బయటకన్నా వీరి సంఖ్యలోపలే ఎక్కువ ఉన్నది. దేశంలోపలగల రుగ్మతలవల్లనే ఎక్కువ దెబ్బతింటున్నది.'' అని రాష్ట్రపతి పెర్కొనిరి.

అనుమానాలను ఆర్థికమంత్రి తిరస్కరించారు.

దేశవ్యతిరేకంగా అమెరికా యీ నిధులను ఉపయోగించలేదని శ్రీ సచీన్ చౌధురి పేర్కొన్నారు.

సభకు ఆర్థికమంత్రి సమర్పించిన నివేదికను అనుసరించి, 1956 నుంచి 1966 మార్చి 31 వ తేదీవరకు "వినియోగం" క్రింద వచ్చిన ఖర్చుల మొత్తం రు. 93.53 కోట్లు అని స్పష్టమైంది.

ఈ మొత్తంలో అమెరికా రాయబార కార్యాలయ పరిపాలన, కార్యక్రమ ఖర్చుల క్రింద రు. 24.50 కోట్లు, అమెరికా ఎయిడ్ సంస్థ ఖర్చులక్రింద రు. 15.04 కోట్లు, నేపాల్‌కు సహాయంగా రు. 28.96 కోట్లు, బర్మాకు సహాయంక్రింద రు.2.19 కోట్లు, విదేశమారకద్రవ్యంలోనికి మార్పు క్రింద రు. 7.18 కోట్లు ఖర్చు చూపారు.

రాష్ట్రాలలో ప్రభుత్వ రంగం పరిశ్రమలు

అమలుకు అవసరమైన నిధులు అందజేస్తామని మెహతా ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 27 : ప్రస్తుతం అమలు జరుగుతున్న, ప్రభుత్వ రంగం పరిశ్రమలను అమలు చేసుకోడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం అవసరమైన సహాయం చేస్తుందని ప్రణాళికా మంత్రి శ్రీ అశోక మెహతా యీవాళ రాజ్యసభలో హామీ ఇచ్చారు.

శ్రీ ఎం. ఎస్. గోవిందన్ నాయర్ ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ మెహతా పై విధంగా తెలియజేశారు. దేశంలో నిర్మాణంలోవున్న పరిశ్రమలు, చురుకుగా అమలు జరుగుతున్నాయని శ్రీ మెహతా చెప్పారు. ప్రభుత్వరంగం పరిశ్రమలకు ఏమైనాసహాయం అవసరమైతే, ఆ సహాయం చేస్తామని ఆయన వివరించారు.

అంతకుముందు శ్రీపతి అమ్మన్నరాజా ప్రశ్నకు శ్రీ మెహతా సమాధానమిస్తూ లోగడ ప్రణాళికలలో చేపట్టిన వివిధ ప్రభుత్వ రంగం పరిశ్రమలను వివరించారు.

నాల్గవప్రణాళిక కాలంలో మద్రాసు,—ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టడానికి సంకల్పించిన ప్రభుత్వరంగం పరిశ్రమలు గురించి కూడా ఆయన పేర్కొన్నారు. నాల్గవప్రణాళికలో ఆంధ్రప్రదేశ్‌లో ఎరువుల ఉత్పత్తికి వినియోగించే భారీపాత్రలు తయారుచేసే కర్మాగారం నిర్మించడానికి, హిందూస్తాన్ యంత్రపరికరాల కర్మాగారం విస్తరింప జేయడానికి ప్రతిపాదించినట్లు ఆయనవివరించారు.

గత మూడు ప్రణాళికలలోను ఆంధ్రప్రదేశ్‌లో వరుసగా రు. 8.29 కోట్లు, రు. 1.7 కోట్లు, రు. 46.99 కోట్లు ఖర్చుచేసినట్లు శ్రీ మెహతా వివరించారు.

దేశంలో పారిశ్రామికంగా వెనుకబడిన రాష్ట్రాలను అభివృద్ధి చేయడానికి ఏమార్గాన్ని ప్రాతిపదికగా తీసుకొంటున్నారని పలువురు సభ్యులు ప్రశ్నించారు. పెక్కుమంది సభ్యులు రాష్ట్రాలవారీగా పెట్టుబడుల వివరాలను అడిగారు. సమగ్రంగా సభలో ప్రకటన చేయవలసిందిగా అధ్యక్షుడు డాక్టర్ జాకీర్‌హుస్సేన్ శ్రీ మెహతాకు సూచించగా ఆయన అంగీకరించారు.

మహారాష్ట్ర, మైసూర్ ముఖ్యమంత్రుల సమావేశం

గస్టు 7 న బెంగుళూరులో

బొంబాయి, జూలై 27 : మహారాష్ట్ర—మైసూరు సరిహద్దు వివాదపరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేయదలిచిన ఏకసభ్య సంఘం పరిశీలనకు నివేదించవలసిన అంశాలను గురించి చర్చించడానికి మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి.పి.నాయక్, మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప బెంగుళూరులో ఆగస్టు 7 వతేదీన సమావేశం అవుతారు.

సిండికేట్ నాయకులు

(1 వ పేజీ తరువాయి)

రావటం శోచనీయం. ప్రత్యక్షంగాగాని, పరోక్షంగాగాని ముఖ్యమంత్రి తమిళ '67లో కూడా ముఖ్యమంత్రిగా ఉండేట్లయితే ఈ ఒప్పందంలో చేరతామని కబురు పంపి ఉండలేదు. ఈ సంగతిని వారే స్పష్టంగా తెలిపి ఉన్నారు. ఇంతకన్నా ఆ పెద్దల పేర్లను లాగటం ఆ పెద్దలకుగాని, మనకుగాని శ్రేయస్కరం గాదు''.

''అంతేకాక సిండికేట్ వారాహారులు కాంగ్రెసు అధ్యక్షుని కలుసుకున్నప్పుడు శాఖల మార్పు విషయం ప్రత్యేకంగా చర్చించబడలేదు. జులై 20వ తేదీన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ శ్రీ కామరాజు ఈ విషయం అతి స్పష్టంగా చెప్పారు. ఆంధ్రప్రదేశ్ మంత్రి మండలిలో శాఖల మార్పు విషయం ప్రత్యేకం చర్చకు రాలేదు''.

''అయితే ఈ మార్పులకు కాంగ్రెస్ అధ్యక్షులు క్లేశపడ్డట్టు ఆయన హావభావములవలన వీరికి గోచరించింది'' అని అధికారవర్గం ప్రతినిధి వివరించారు.

ఈ ఏడు భారత్‌కు 90 కోట్లడాలర్లఋణం

ప్రాజెక్టేతర పథకాల క్రింద ఋణదాతల బృందం సహాయం

న

ఆర్థిక పరిస్థితపై మసానీ ప్రకటన

కనుమలు, వ్యయం తగ్గించాలని, కొత్త పథకాల అమలు నిలపాలని సూచన

న్యూఢిల్లీ, జూలై 27: దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయడానికి, రూపాయి మారకం విలువను తరిగి తగ్గించకుండా నివారించడానికి స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ ఎం. ఆర్. మసానీ నిన్న లోక్‌సభలో అయిదు అంశాల కార్యక్రమాన్ని ఒక దానిని సూచించారు.

ఆర్థిక పరిస్థితిపై చర్చ జరిగినప్పుడు శ్రీ మసానీ మాట్లాడుతూ ఈ క్రింది సూచనలను చేశారు:

(1) తిరిగి లోటుబడ్జెట్ ఆర్థిక విధానానికి, రిజర్వుబ్యాంకుపై నోట్లు ప్రింటు చేయడానికి, ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించాలి. (2) పౌర కార్యక్రమాలపైన, అభివృద్ధికి సంబంధించనటువంటి కార్యక్రమాలపైన ఖర్చును ఎక్కువగా తగ్గించాలి. రెవిన్యూ వ్యయంపైన మూడుశాతం, పెట్టుబడివ్యయం పైన అయిదు శాతం కోత వుండాలి.

(3) విదేశ ఋణాలను పూర్తిగా పారిశ్రామిక, వ్యవసాయ రంగాల అభివృద్ధికి, విద్యుచ్ఛక్తి, రవాణా, నీటి పారుదల మొదలైన వాటి అభివృద్ధికి, కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని అమలు జరపడానికి మాత్రమే ఖర్చు చెయ్యాలి.

(4) ఇక ముందు ప్రణాళికల రచనను నిలపాలి. అలాగే ఆర్థిక వ్యవస్థ పటిష్టం అయ్యేవరకు కొత్త పథకాల అమలును కూడా ఆపివేయాలి.

(5) ప్రత్యక్ష, పరోక్షపు పన్నులను తగినంతగా తగ్గించాలి.

ప్రత్యక్ష, పరోక్షపు పన్నులలో కోత విధిస్తూ ప్రభుత్వం ఒక అనుబంధ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టాలని శ్రీ మసానీ సూచించారు. కంట్రోళ్ళ పద్ధతికి పూర్తిగా స్వస్తి చెప్పాలని, స్వల్ప నియంత్రణ ఉత్తరువును రద్దు చేయాలని, దిగుమతి లైసెన్సులను కూడా తీసివేయాలని ఆయన కోరారు.

ప్రభుత్వం గనుక ఈ చర్యలను అమలు జరిపినట్లయితే రూపాయి విలువ తగ్గింపు ద్వారా ప్రజలకు ఎన్ని ఇబ్బందులను కలుగజేసినా సమంజసమే అవుతుందన్నారు. అయితే ఈమార్పులు చేసే స్తోమతు ప్రభుత్వానికి లేదన్నారు పరిణత సహాయం పొందడానికే రూపాయి విలువ తగ్గింపు ఉద్దేశించబడినదని ఆయన అన్నారు.

16,000 కోట్ల రూపాయలను (వాల్వవ ప్రణాళికలో) ప్రభుత్వ రంగంలో పెట్టుబడి చేయబోతున్నారని, ప్రభుత్వ రంగం విరుద్ధయోగమని, నిష్ప్రయోజనమని ఆయన చెప్పారు

శ్రీ జోయాచిమ్ ఆల్వా: బిర్లా ప్రణాళికను ఆయన కోరుతున్నారు.

మరొక సభ్యుడు: ఆయన మనస్సు టకవైపు రహదారిలా వుంది.

కాంగ్రెస్ సభ్యులు శ్రీ ఆర్. కె. ఖాదిల్కర్, శ్రీ వి. బి. గాంధిగార్లు రూపాయి మారకం విలువను సమర్థించారు.

రూపాయి విలువ తగ్గింపు దృష్ట్యాను దాని ఫలితాల దృష్ట్యాను కరెన్సీ సంస్కరణలకు సంబంధించిన అన్ని అంశాలను పరిశీలించడానికి ఒక "కరెన్సీ సంఘాన్ని" నియమించాలని శ్రీ గాంధి సూచించారు

దుబారా ఖర్చును నిలిపివేయాలని శ్రీ ఖాదిల్కర్ కోరారు.

రూపాయి మారకం విలువ తగ్గింపు దేశానికి ఏమాత్రం లాభదాయకంకాదని జన సంఘం నాయకుడు శ్రీ యు. ఎస్. త్రివేదీ అన్నారు. సత్ఫలితాలు ఇవ్వని ప్రభుత్వ రంగానికి వాల్వవ ప్రణాళికలో 16000 కోట్ల రూపాయలను కేటాయించినందుకు ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు.

రూపాయివిలువ తగ్గింపును శ్రీ ఎస్. ఎస్. ద్వివేదీ కూడా విమర్శించారు.

రూపాయి విలువను తగ్గించాలన్న నిర్ణయాన్ని ప్రకటించేవరకు, విలువ తగ్గింపు జరగబోదని చెప్పడం ప్రభుత్వం ధర్మమని శ్రీ కె. సి. పంత్ చెప్పారు.

———:o:———

'పంచాయతీరాజ్ సంస్థల నుంచి విద్యను తొలగించాలి'

లోక్‌సభలో సభ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూలై 27: విద్య సంస్థల నిర్వహణను పంచాయతీరాజ సంస్థలకు అప్పగించడంవల్ల బంధుప్రీతి పెరిగినదని, విద్యాస్థాయి దిగజారిపోతున్నదని పలువురు సభ్యులు నిన్న లోక్‌సభలో ఆరోపించారు. విద్యను పంచాయతీ రాజ సంస్థల అదీనం నుంచి తప్పించాలని వారు కోరారు.

ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ కాశీరామ్ గుప్తా మాట్లాడుతూ రాజస్థాన్‌లో విద్యను పంచాయతీరాజ సంస్థలకు అప్పగించారని, అక్కడ జిల్లా బోర్డు ప్రముఖుల అధికారపక్షం అనుయాయులకే ఉద్యోగాలు యిస్తున్నారన్న వార్త నిజమేనా అని అడిగారు.

ఆహార శాఖామంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం జవాబిస్తూ, విద్య, ముఖ్యంగా ప్రాథమిక విద్య రాష్ట్రాలకు సంబంధించినది కాబట్టి దానిని గురించి రాష్ట్ర శాసన సభలో తప్ప పార్లమెంటులో ప్రశ్నించరాదని చెప్పారు.

పేక ముక్కలకోసం రు 53 లక్షల ఖర్చు

న్యూఢిల్లీ, జూలై 27: ఎక్కువ నాణ్యంగల పేక ముక్కలను దిగుమతి చేసుకొనేందుకు గత ఏడాది 53 లక్షల రూపాయలకు తక్కువ కాకుండా విదేశ మారక ద్రవ్యం వ్యయమైనట్లు కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఆర్. కె. ఖాదిల్కర్ నిన్న లోక్ సభలో వెల్లడించారు.

ఆర్థిక పరిస్థితిపై నిన్న లోక్ సభలో చర్చ జరిగినప్పుడు శ్రీ ఖాదిల్కర్ మాట్లాడుతూ "బ్రహ్మాండమైన భవనాల" కోసం 3000 కోట్ల రూపాయలను ఖర్చు పెట్టారని చెప్పారు.

100 కోట్ల రూపాయల విదేశ మారక ద్రవ్యం మీరుయినదో తెలియకుండా పోయినదని, దీనిని గురించి దర్యాప్తు జరపాలని ఆయన కోరారు. సంతాన సంఘం సభ్యుడిగా తాని విషయాలను తెలుసుకొన్నట్లు చెప్పారు.

వర్తకుల ఆరెస్తులు

అఖిల భారత వాణిజ్య సంస్థ అధ్యక్షుని నిరసన

పాట్నా, జూలై 27: భారత వాణిజ్య మండలుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఆర్. బి. అమీన్ నేడొక ప్రకటన చేస్తూ దేశంలోని వాణిజ్య వర్గాలను "రాజకీయంగా బాధించడం" జరుగుతున్నదని ఆరోపిస్తు అందుకు తన తీవ్ర నిరసనను తెలియజేశారు.

పంజాబులో వర్తకులను మూకుమ్మడిగా అరెస్టు చేయడం ఆమాటకు వస్తే దేశంలో ఏ ప్రాంతంలో ఇలాంటి పని జరిగినా, అది దేశంలోని చిక్కులన్నింటికి కారకులు వారేనని, చూపడానికి జరుగుతున్నదని, నిజం ఆలోచిస్తే ప్రణాళికను సరిగా అమలు జరపని ఫలితంగానే ప్రజలు ఆర్థికమైన చిక్కులను అనుభవిస్తున్నారని చెప్పక తప్పదని కూడా ఆయన అన్నారు.

ఉత్పత్తికంగా డివిడెండ్లు, వేతనాలు నిర్ణీత కాలం పరిమితం చేసుకోవడానికి ప్రయత్నం జరగాలని, తద్వారా ధరల స్థిరీకరణను సాధించాలని కూడా శ్రీ అమీన్ సూచించారు. అధిక ధరలు వల్ల ఏర్పడిన పరిస్థితులను అరికట్టడానికి ఇలాంటి చర్యలు అత్యవసరమని అన్నారు. అధికోత్పత్తి, మార్కెట్ సేల్చు అనేవి మాత్రమే వాడకం దారులకు పూర్తి విశ్వాసాన్ని కలిగించ గలవని చెప్పారు.

మూడు వారాలలో 7303 దిగుమతి లైసెన్సులు

న్యూఢిల్లీ, జూలై 26: దిగుమతుల విధానం సడలింపు అనంతరం, పరిశ్రమలు తమ వుత్పాదక శక్తిని పూర్తిగా సాధించేందుకు త్వరితగతిని లైసెన్సులు మంజూరు చేస్తున్నట్లు నేడు అధికార రీత్యా ప్రకటించారు.

గత మూడు వారాలలోనూ కోటి రూపాయల మేరకు 7303 దిగుమతి లైసెన్సులు ఇచ్చినట్లు తెలుస్తున్నది. 10 వేల లైసెన్సు దరఖాస్తులపై చర్య తీసుకొన్నారు. వచ్చే కొద్ది వారాలలోను దాదాపుగా మిగిలిన అన్ని దరఖాస్తుల పైనా చర్య తీసుకొంటామని భావిస్తున్నారు.

న్యూఢిల్లీలో యీ నెల 22 న కేంద్ర రైల్వేమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ రైల్వేబోర్డు సభ్యుల, మండలాల జనరల్ మేనేజర్ల సమావేశంలో ప్రసంగిస్తున్న దృశ్యం.

వోల్గాగ్రాడ్‌లో శ్రీ కామరాజ్

చరిత్రాత్మక ప్రదేశాల సందర్శన

వోల్గాగ్రాడ్, జూలై 26—నిన్న ఈ చరిత్రాత్మక నగరానికి వచ్చిన భారత కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నేడు నిర్విరామ కార్యక్రమంతో గడిపారు.

ఉదయం ఆయన నగర మేయర్ శ్రీ ఇవాన్‌మఖిలోవిచ్‌కొ కలిసి చర్చలు జరిపి, నగర పౌర జీవనాన్ని గురించి తెలుసుకున్నారు.

నాని దుండగులకు, రష్యన్ సైనికులకు మధ్య రెండవ ప్రపంచ యుద్ధంలో నులుయేన్ కొండపై జరిగిన భీకర పోరాటం చిహ్నంగా నిర్మించిన స్మృతి చిహ్నాలలో ఒక దాని సమీపానను నగర మేయరు కోలాలాన్ శ్రీ కామరాజుకు బహూకరించారు.

తర్వాత శ్రీ కామరాజు శిశుపోషణాలయాన్ని సందర్శించి అక్కడ పిల్లలతో కలసి కొంత సేపు ఆటలాడారు.

వోల్గాగ్రాడ్ బాలల తరపున భారత్ బాలలకు అందజేయవలసిందిగా ఒక అటబొమ్మను కానుకగా అందుకున్నారు. బాలికమారినా శ్రీ కామరాజుకు బహూకరించింది మధ్యాహ్నం శ్రీ కామరాజు వోల్గా నదిలో బోటుమీద విహారయాత్ర చేశారు. నిన్న సాయంత్రం ఆయన మామాయేవ్ కొండ, చారిత్రాత్మక స్థలాలు సందర్శించారు.

———:o:———

పశ్చిమ గోదావరిలో కుండపోతగా వర్షం

పాలకొల్లు, భీమవరంలలో 20 దుక్కుల వర్షం: పరిచేలన్నీ జలమయం

(స్వకీయ విలేఖరి)

పాలకొల్లు, జూలై 27: గత నాలుగు రోజులుగా ఇక్కడ కుండపోతగా వర్షం కురుస్తున్నది. పాలకొల్లు లాకులో తీసిన లెక్క ప్రకారం ఈ నెల 24వ తేదీ రాత్రి లగాయతు నిన్నటికి మొత్తం 21 దుక్కుల వర్షం కురిసినట్టు తెలిసింది.

గత ఎనిమిది నెలలుగ వర్షం లేక బాధపడిన రైతులు ఇప్పుడు అధిక వర్షాల బాధను అనుభవిస్తున్నారు. వూడ్పులు చేసిన చేలన్నీ నీట మునిగి పోయాయి. నారు మళ్లు పోసి ఇప్పటికి 2 నెలల 15 రోజులు అయిన కారణాన, కొత్తగా వూడ్పులకు ఈ నారుమళ్లు పనికి రాకుండా పోయాయని కూడా రైతులు భీతి చెందుతున్నారు.

దీనికి తోడు మురుగుపారుదల సౌకర్యాలు సరిగా లేనందున పొలాలకే కాక, గ్రామాలకు కూడా వరద ప్రమాదం ఏర్పడి ప్రజలు నానా బాధపడుతున్నారు.

భీమవరంలో

భీమవరం పరిసర ప్రాంతాలలో ఈ నెల 24వ తేదీ మధ్యాహ్నం నుంచి 20 గంటలలో మొత్తం 14 వుర దుక్కుల వర్షం కురిసింది. పరిచేలన్నీ జలమయ మయ్యాయి. ఎటు చూచినా వర్షపు నీటి ప్రవాహం కనిపిస్తూ ఉంది. వరద నీరు గ్రామాలను చుట్టు ముట్టింది. రాకపోకలు బంద్ అయ్యాయి.

గుంటూరుజిల్లాలో

తెనాలి తాలూకాలో నాల్గు రోజుల నుండి ఎడతెరపి లేకుండా కురిసే వర్షాల మూలంగా పరినాట్లు వేసిన పొలాలకు తీరని నష్టం సంభవించింది. మురుగు నీటి ప్రవాహంలో అంగలకుదురు, జాగర్ల మూడి, చెకూరు, సెలపాడు, ఉప్పలపాడు, హవ్ పేట, కొలకలూరు, పేటపాలెం, తోటపాలెం, వనివేరు, యడ్లపల్లి, పరిమిజనని, మేమూరు, బూతుమల్లి, తెనాలి, బుర్రిపాలెం మొదలగు గ్రామాలలోని పరినాట్లు వేసిన పొలాలు మునిగి పోయినవి. పరిపైర్లు నీటిలో వాల్గంయిదు రోజుల నుండి మునిగిపోయున్నవి. ఎటు చూచినా నీటి ప్రవాహం మితి మీరుతున్న కారణాన రైతులు నానా కష్టాలకు గురి కావలసి వచ్చింది. తిరిగి నాట్లు వేసుకోవాలంటె నారు ధరలు విపరీతంగా పెరిగి పోయినవి. అధిక ధరలు పెట్టి బ్లాకు మార్కెట్టులో కొని వేసిన ఎరువులు మురుగునీటి ప్రవాహానికి కొట్టుకొని పోవటం చూచి రైతులు తిరిగి బ్లాకులో కొనడం ఎట్లాగా అని విచారగ్రస్తులై ఉన్నారు. ఇంకా కారు మేఘాలు ఆకాశంలో దట్టంగా క్రమ్ముకొని ఉన్నవి.

పొన్నూరు సబ్ తాలూకాలో పడమటి వైపు వున్న షుమారు 20 వేల యకరాల వరి పైరు వరద నీటిలో మునిగిపోయింది.

కొమ్మమూరు కాల్వ, కొల్లిమర్ల, తుంగభద్ర మురుగు కాల్వలు గతవారం ద్వితీయార్థభాగంనుండి పొంగి ప్రవహిస్తున్నవి. నీటి వరవటి వల్ల మాగాణి చేలల్లో వరద ప్రవాహం లాకిడికి వరి పైరు కొట్టుకుని పోతున్నది. ఈ కొట్టుకు పోతున్నందున తిరిగి నాటు వేయవలసిన దుస్థితి తప్పదు.

పొన్నూరు—వరగాని మధ్య నడిచే ప్రయాణీకుల బస్సుల రాకపోకలు ఆగిపోయినవి.

పడమటి కనుసులు, కొండవీటి కొండల ప్రాంతాలలో కురిసే వర్షం బంగాళాతంలో కలవడానికి పొన్నూరు సబ్ తాలూకాగుండా ప్రవహించాలి. కాలువలు అన్నీ పొంగి ప్రవహిస్తున్నవి. అందువల్ల వరి పొలాలు నీటి మయమైనవి. నాటు వేయవలసిన పొలాలలో పని నిలిచిపోయినది.

అసలే మూడు సంవత్సరాలనుండి వరదల వల్ల రైతుల పరిస్థితి దెబ్బతిన్నది. ఈ వరదలు ప్రస్తుతం ఇంకొక గొడ్డలిపెట్టు అని వ్యవసాయదారులు భయపడుతున్నారు. ఇటీవల కొల్లిమర్ల మురుగుకాల్వ కట్టలు పెంపు చేశారు. కాని కాల్వలో మరుమ్మాలు, మెలికలు సరిచేయకుండానే కట్టలు పోయడం జరిగింది. ఆ పనులు చేయించకుండానే పెద్ద మొత్తం వెచ్చించడం ప్రజాధనం దుర్వినియోగం చేయబడినదని రైతులు అంటున్నారు.

———:o:———

కాంగ్రెసువల్ల మేలు జరుగదని సుస్పష్టం

ప్రత్యామ్నాయ ప్రభుత్వస్థాపన ముఖ్యమని దీనదయాళ్ ప్రకటన

విజయనగరం, జూలై 26: దేశంలో సాంఘికంగా గానీ, ఆర్థికంగా గానీ ప్రజలకు ఎట్టి పులోగతిని కాంగ్రెసు సాధించి పెట్టలేదనే విషయం యీ 18 సంవత్సరాల పరిపాలన వలన ఎట్టి అనుమానం లేకుండా ఋజువైందనీ జనసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ నిన్న ఇచ్చట జరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సభలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

కాంగ్రెసు వైఫల్యం చెందినందున దేశంలోని విద్యావంతులు ముందుకు వచ్చి కాంగ్రెసుకు ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పాటు చేయాలని శ్రీ ఉపాధ్యాయ విజ్ఞప్తి చేశారు.

ప్రధానులు మారినను, ముఖ్యమంత్రులు మారినను కాంగ్రెసు పరిపాలనలో ఎట్టి మార్పు ఉండదు అని కూడా శ్రీ ఉపాధ్యాయ పేర్కొన్నారు.

కమ్యూనిస్టులు నిర్వహించే బంద్ ఉద్యమాలను ఆయన నిరసిస్తూ, ఒత్తిడి తెస్తేనే గాని ప్రభుత్వం ఏ పనీ చేయజాలదనే భావం ప్రజలకు కలగకుండా ప్రభుత్వం జాగ్రత్త పడాలని అన్నారు.

అంతకు ముందు శ్రీ ఒబ్బిలిసెట్టి స్వాగతోపన్యాసం యిచ్చారు. ఆహ్వాన సంఘం తరపున శ్రీ ప్రకాశం 8001 రూపాయలను బహూకరించారు. శ్రీ వి. రామారావు వందన సమర్పణ చేశారు.

నటరాజ గుడిలో ముఖ్యమంత్రి పూజ

చిదంబరం, జూలై 26: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి పతి సమేతంగా నిన్న రాత్రి ఇక్కడికి వచ్చారు. నటరాజదేవాలయంలో నేటి ఉదయం ముఖ్యమంత్రి పూజలు చేశారు.

ముఖ్యమంత్రి దంపతులకు దేవాలయం వద్ద అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం యిచ్చారు. దేవాలయం పునరుద్ధరణకై తిరుపతి దేవస్థానం నిధులనుండి ధనం మంజూరు చేయాలనీ, విద్యార్థులకు పుస్తకాల వేతనాలు ఇవ్వాలనీ అర్చకులు ఆంధ్ర ముఖ్యమంత్రిని కోరారు.

ముఖ్యమంత్రి దేవాలయ పునరుద్ధరణ కార్యక్రమాన్ని పరిశీలించారు.

నేటి సాయంత్రం ముఖ్యమంత్రి బృందం మద్రాసుకు బయలుదేరి వెళ్లారు.

రాజ్యసభలో రూలింగ్

(1 వ పేజీ తరువాయి)

ఏఒక్క సభ్యుడూకూడా సిద్ధంగాలేదని ఆయన అన్నప్పుడు సభ్యులు అందరూ నవ్వారు.

ఉద్యోగంలో జరిగిన చర్చను సభాధ్యక్షుడు శ్రీ జాకీర్ హుస్సేన్ ముగిస్తూ, ఈ వ్యవహారంలో సభాభక్తులకు భంగం కల్గించే అంశం లేదన్నారు

సావధాన తీర్మానానికి సమాధానంగా ఆర్థిక మంత్రి తన ప్రకటనను చేసినందువల్ల, నామినేటెడ్ సభ్యుడు శ్రీ ఎం. ఎన్. కౌల్ పేర్కొన్నట్లుగా, ఆర్థిక మంత్రి పబ్లిక్ అకౌంట్స్ కమిటీకి వ్యతిరేకంగా వ్యవహరించారని మనం భావించ వీలులేదని కూడా ఆయన చెప్పారు.

శ్రీ కౌల్ ప్రస్తావించినటువంటి సంప్రదాయాన్ని స్పర్శించి మార్పులకు కారణంగా స్థిరమైన సంప్రదాయాన్ని (కమిటీ నివేదికపై ప్రభుత్వం అభిప్రాయాలను తిరిగి కమిటీకి తెలపాలి) కొనసాగించాలని సభాధ్యక్షులు పేర్కొన్నారు.

కమిటీ నివేదికపై ప్రభుత్వం అభిప్రాయాలను తిరిగి కమిటీకి నివేదించినట్లు ఆర్థిక మంత్రి ప్రకటనవల్ల తెలుస్తోందని, కమిటీనివేదిక కోసం ఎదురు చూడవలసి వున్నదని, ఈవ్యవహారాన్ని కమిటీ ప్రభుత్వం మాత్రమే తేల్చుకొనాలని, అప్పుడు ఈ సభలో ఒక ప్రకటనను చేయవచ్చునని ఆయన చెప్పారు.

డాక్టర్ జకీర్‌హుస్సేన్ ఇంకా ఇలా అన్నారు: "ఆర్థిక మంత్రి చేసిన ప్రకటన గురించి నేడు మనం చర్చించకూడదు. ఆ ప్రకటన చేయబడినట్లుగానే మనం భావించాలి. ఈ లోగా అంటే ఉక్కు శాఖ మాజీ కార్యదర్శిపై వచ్చిన "ఆక్షేపణలు" నివారణ అయ్యేవరకు, ప్రధాన మంత్రి పేర్కొన్న విధంగా, ఆ అధికారిని మరొక పదవిలో నియమించే ప్రశ్నే లాకూడదని ఈ సభవారు ఏకగ్రీవంగా అభిప్రాయపడుతున్నారు." అధ్యక్షుని రూలింగ్ పట్ల సభ్యులు హర్షధ్వనాలు చేశారు. పిదప సభ మధ్యాహ్నానికి వాయిదా పడింది.

లోక్ సభకు ఆర్థికమంత్రి హామీ

ప్రభుత్వం అభిప్రాయాలపై పబ్లిక్ అకౌంట్స్ కమిటీ తన అభిప్రాయాన్ని తెలిపేవరకు శ్రీ భూతలింగంను బ్రస్సెల్స్‌కు రాయబారిగా పంపే విషయం తలపెట్టబోదని ఆర్థిక మంత్రి శ్రీ శచిన్ చౌధురి నేడు లోక్ సభకు హామీ నిచ్చారు.

శ్రీ భగవత్‌జాఆజాద్, మరి ముగ్గురు సభ్యులు ప్రతిపాదించిన సావధాన తీర్మానానికి శ్రీ చౌధురి సమాధానమిస్తూ, అకౌంట్స్ కమిటీ ప్రభుత్వానికి తన 50 వ నివేదికను సమర్పించడానికి ముందుగానే శ్రీ భూతలింగం నియామకం (బ్రస్సెల్స్‌లో రాయబారిగా) జరిగిందన్నారు.

———:o:———

నూజివీడు ప్రాంతంలో వరదలు

విజయవాడ జూలై 27: గత నాల్గైదు రోజులుగ కురిసిన వర్షాల ఫలితంగా విజయవాడ—నూజివీడు మధ్య గ్రామాలలో అనేకచోట్ల పొలాలంతా జలమయమైపోయాయి. పొలాలలో నీరు ఒక మహానదిలాగా ప్రవహిస్తోంది. నిడుమూరూరు అవతల వున్న రోడ్డు వంతెన పైగా బుడమేరు పొంగి ప్రవహిస్తున్నది. రాకపోకలకు ఆటంకం కలుగచేస్తోంది.

సభలు - సమావేశాలు

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి 58వ జన్మ దినోత్సవం విజయవాడ సిటీ కాంగ్రెసు కమిటీ ఆఫీసులో ఈ నెల 28వ తేదీన జరుగుతుంది. సాయంకాలం 6.00 గం. లకు భానన్నారాయణ హాలులో జరిగే సభకు ఆర్థిక మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి అధ్యక్షత వహిస్తారు.

చర్చ వాయిదా

(1 వ పేజీ తరువాయి)

నికి తెలుసు. సభా వాయకుడు సభ వారిని పత్రులవారి స్థాయికి తీసుకు వచ్చారు. ఆయన ఆర్థికపరిస్థితిపై తీర్మానానికి నోటీసు యివ్వడం ద్వారా సభ్యులను, సభాపతిని సరిమార్గం పట్టించారని శ్రీ రంగా వివరించారు.

సభాపతిని ఘరాటంలో పెట్టే విధంగా, సభా నిర్వాహకులు వర్తించారని శ్రీ రంగా ఆరోపించారు.

ప్రతి పద్దులోని కొందరు మిత్రులు సస్పెన్షనే అల్లరితో తమ పార్టీకి సంబంధం లేదని శ్రీ రంగా చెప్పారు. అయితే ఈ అల్లరికి ఎక్కువ బాధ్యత ప్రభుత్వానిదేనని ఆయన అన్నారు. ప్రభుత్వం సభవారికి, సభాపతికి క్షమాపణ చెప్పుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వానికి ఆ హామీ దాటేసట్లయితే, వారికి హామీ ఎలా సంక్రమిస్తుందని శ్రీ రంగా ప్రశ్నించారు.

శ్రీమతి రేణు చక్రవర్తి (మితవాద కమ్యూనిస్టు) ప్రధాన మంత్రి నిర్ణయానికి హర్షం వెలిబుచ్చారు. ఆర్థిక మంత్రి తీర్మానంపై చర్చకు ప్రతిపక్షాలు దాదాపు ప్రత్యేకంగా కలుగచేశాయని అంగీకరిస్తూ, ఉన్నత పార్లమెంటరీ సంప్రదాయాన్ని నెలకొల్పడమే తమ లక్ష్యమని శ్రీమతి చక్రవర్తి పేర్కొన్నారు. అవిశ్వాస తీర్మానానికి అగ్రస్థానం యివ్వాలని ఆమె అన్నారు.

ప్రధాన మంత్రి మాట్లాడిన పార్లమెంటరీ మాటాలకు వ్యతిరేకంగానే ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని శ్రీమతి రేణు చక్రవర్తి విమర్శించారు. సభా కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించడానికి, భవిష్యత్తులో ఇటువంటి పందర్భాల్లో విస్మరాయ స్థితి ఏర్పడకుండా, నిబంధనలను బాగా చూడవలసిందని ఆమె సభాపతికి విజ్ఞప్తి చేశారు.

శ్రీ ఆర్. వి. బాజీ (జనసంఘం) ప్రధాన మంత్రి నిర్ణయం పట్ల హర్షం వెలిబుచ్చారు. ఈ నిర్ణయం ముందే జరిగితే, సభలో గంభీర సంఘటనలు నివారించబడి వుండేవని ఆయన అన్నారు.

———:o:———

సౌదీ అరేబియాలో బ్రిటిష్ స్థావరం

అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్ ఆరోపణ

కైరో, జూలై 27: సౌదీ అరేబియాలో బ్రిటన్ ఒక స్థావరాన్ని నెలకొల్పుతున్నట్టు సమైక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్ గత రాత్రి ఫిర్యాదు చేశారు.

ఫరోక్‌రాజును గద్దెదించిన విప్లవం 14వ వార్షికోత్సవ సందర్భంగా అలెగ్జాండ్రియాలో ఏర్పాటైన సభలో నాసర్ మాట్లాడుతూ పొరదుస్తులలోవున్న బ్రిటిష్ సైనికులు సౌదీఅరేబియాలో కొత్త బ్రిటిష్ స్థావరాన్ని నెలకొల్పుతున్నట్లు ఆరోపించారు.

(ఇటీవల సౌదీ అరేబియాకు నిత్రాలుగానున్న జెట్‌విమానాలు నడిపేందుకు బ్రిటన్ తన సైనికదళం సైలట్లను సమకూరుస్తున్నదని బ్రిటిష్ వార్తా పత్రిక గార్డియన్‌కు లోగడ ఇచ్చిన ఇంటర్వ్యూలో నాసర్ పేర్కొన్నారు. బ్రిటిష్ విదేశాంగ కార్యాలయం ప్రతినిధి ఈ ఆరోపణను ఖండిస్తూ శిక్షణ ఏర్పాట్ల కోసమే సైలట్లను పంపడం జరిగిందని చెప్పారు.)

సెప్టెంబర్‌లో అల్జీర్స్‌లో జరపాలని తలపెట్టిన అరబ్ అధినాయక సభను నిలవనివ్వకుండా వాయిదావేయాలని ఆయన కోరారు. సౌదీఅరేబియాతో ఈఇబ్బంది సమస్యల పరిష్కారానికి తాను తాయత్తులా కృషి చేశానని, కాని అరబ్ అభివృద్ధి నిరోధక శక్తులు ఇజ్రాయిల్‌కంటే తమనే ఎక్కువగా ద్వేషిస్తారని ఆయన అన్నారు.

నాగవిద్రోహులతో ఆగస్టుచర్చలు

దినేష్‌సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 26: వచ్చేనెలలో నాగావిద్రోహులతో తిరిగి చర్చలు జరుగుతాయనీ, తేదీలపై తుదినిర్ణయం జరుగుతూ వుందనీ, విదేశవ్యవహారాలశాఖ సహాయమంత్రి శ్రీ దినేష్‌సింగ్ నేడు రాజ్యసభలో చెప్పారు.

విద్రోహచర్యలు నిలిపివేస్తూ, నాగావిద్రోహుల నాయకుడు చేసిన ప్రకటనను ప్రభుత్వం హర్షిస్తున్నదని చెబుతూ, విద్రోహ చర్యలపై ఈ ప్రకటన ప్రభావం కొంత ఉండగలదని ఆశిస్తున్నామని ఆయన అన్నారు.

ప్రభుత్వం భారతజాతీయతను మాత్రమే గుర్తించిందని ఆయన స్పష్టం చేశారు.

మనోవాంఛితవ్యక్తిద్వారా సంప్రతింపులు జరగాలని రెవరెండ్ మైకేల్‌స్కాట్ చేసిన ప్రకటనపై ప్రభుత్వం వైఖరి ఏమిటని అడిగగా, నాగాసమస్య అంతరంగికమైనదనీ, బయటి వారి జోక్యము సహించమనీ ఆయన జవాబిచ్చారు.

అమ్మకము

మంచి స్థితిలోనున్న ఒక పవర్ కారియర్ అమ్మబడును. వివరములకు ది హిందుస్థాన్‌కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్, తుమ్మపాలెం 42/4 విశాఖపట్నం—అరకురోడ్, విశాఖపట్నంజిల్లా.

Account Test Andhra Pradesh for: Executive officers, Subordinate officers, Parts: I. II, P.W.D. Headmasters, Deputy Inspectors Test, Zilla Parishad Account Test, Postal tuition offered. Prospectus free. Apply to: Account Test Institute; Egmore; Madras-8

ఉచితము ఉచితము

తెల్ల మచ్చలు

మూర్వ్యాతిపహించిన డాగ్ సాఫా ప్రత్యేక ఔషధము తెల్లమచ్చలను సులభముగ పోగొట్టుటలో 1925 సం. నుండి ప్రఖ్యాతి వహించియున్నది. మూడురోజులు వాడినంతనే మచ్చలు తెలుపుదనం ఆ పైన కొన్నిరోజుల్లోనేవర్ణాత్మకగా మారుచేయు శక్తిగలదు. ఉచితంగ ఒక ప్యాకెట్ మందు ఇవ్వబడును. వకలుచుదూరి మోసపోకండి.

Bengal Ayurved Bhawan
P. O. Katri Sarai (Gaya)

ఏజంట్లు కావలయును

క్రింది ఊళ్ళలో ఆంధ్రపత్రిక, పత్రికా వాటాలు, ఖాళీలున్నవి. నిరుద్యోగ బాధితులైన ఏ. కలుగుచున్నటకుమ్యూన్‌చెందర్లు కావలెను

ఊరు:	జిల్లా:
ఆలేరు —	నల్గొండ
భువనగిరి —	"

మేనేజరు, ఆంధ్రపత్రిక

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్

ప్రకటన నెం 10/1966 67

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ హెల్త్ సర్వీసు నందు స్టూడెంట్ హెల్త్ ఎడ్యుకేషన్ యూనిట్‌నందు ఆఫీసర్—ఇన్—చార్జిగా పనిచేయుటకై 25—8—66 తేదీసాయంత్రము 5 గంటల వరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. ప్రభుత్వోద్యోగులుగా వున్నవారు కూడా దరఖాస్తు చేయవచ్చును.

అర్హతలు: ఈ క్రింది అర్హతలు లేక వానికి సమానమైనవి పొందియుండవలెను.

(1) గుర్తింపబడిన యూనివర్సిటీ నుండి సైన్సు లేక ఆర్ట్సులో మొదటి లేక రెండవ తరగతి మాస్టర్ డిగ్రీ, (2) గుర్తింపబడిన యూనివర్సిటీ నుండి బి.ఇడి, బి.టి. లేక డి.టి. డిగ్రీ మరియు (3) గుర్తింపబడిన ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూషనులు లేక పాఠశాలలందు కనీసము అయిదుయేండ్లు ఉపాధ్యాయ పదవిలో అనుభవము.

వయస్సు: 1—7—66వ తేదీ నాటికి 18 సంవత్సరములకంటే ఎక్కువగాను, 35 సంవత్సరములకంటే తక్కువగాను వుండవలెను. పాత్ర వయోపరిమితి విషయమై పడలింపులు పొందగల వర్గములు వివరములు "అభ్యర్థులకు కమిషనర్ వారి నలహాలు వగైరా"లలో చూడవలెను.

ఫీజు: చెల్లించవలసిన ఫీజు రు. 15/— యుద్ధములో పనిచేసినవారికి (ఎ. ఎస్. ఎ సైనికులతో సహా) మరియు షెడ్యూల్డు కులములు, షెడ్యూల్డుతెగల వారికిని మరియు ఏజెన్సీ ప్రాంతము లలోని వెనుకబడిన తరగతి వారికిని ఫీజు చెల్లింపులయందు మినహాయింపు చూపబడును.

జీతము: జీతము స్కేలు రు. 325/— 20—425—25—700.

పార్లమెంట్, శాసన సభ్యుల నియమావళి

రూపొందించడానికి కాంగ్రెస్. ప్రతిపక్షాల సుముఖత

న్యూఢిల్లీ, జులై 26 : పార్లమెంట్ సభ్యులకు, ప్రభుత్వానికి మధ్య ప్రవర్తన నియమావళిని రూపొందించే విషయాన్ని గురించి ప్రతిపక్షాల వారుకులు నేడు చర్చించారు. అంతకుముందు యీ విషయాన్ని పార్లమెంటు కాంగ్రెస్‌పార్టీ కార్యవర్గ సమావేశంలో చర్చించారు. దేశీయాంగశాఖ రూపొందించిన ముసాయిదా నియమావళిపై యీ చర్చలు జరిగాయి. ఈ రెండు సమావేశాలకు దేశీయాంగశాఖామంత్రి శ్రీ నందా, విద్యా మంత్రి శ్రీ చాగ్లా, పార్లమెంటరీ వ్యవహారాల శాఖామంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా హాజరయ్యారు.

నియమావళిని రూపొందించడానికి యీ రెండు సమావేశాలకు హాజరైనవారు సుముఖతను వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.

తమ అస్తిపాస్తులను గురించి ప్రతియేడూ వివరాలను తెలియజేయవలసిందని పార్లమెంటు సభ్యులను కూడా కోరాలని అలివాద కమ్యూనిస్ట్ సభ్యుడు శ్రీ ఆనందన్ నంబియార్, ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ ఎ. డి. మణి ప్రభృతులు ప్రతిపక్ష నాయకుల సమావేశంలో మాచించారు.

ఏ ఒక్క ప్రభుత్వ ఉద్యోగిని గురించీ పార్లమెంటు సభ్యులు ప్రయత్నించరాదని ముసాయిదా నియమావళిలోగల ప్రతిపాదనపై సుదీర్ఘచర్చ జరిగింది.

ఈ ప్రతిపాదనను శ్రీ చాగ్లా సమర్థిస్తూ, రాజ్యాంగం 311 వ అధికరణలో ప్రభుత్వోద్యోగులకు తగిన రక్షణ కల్పించబడిందనీ, అందువల్ల వారు బయటివారి సహాయాన్ని కోరవలసిన అవసరం లేదనీ చెప్పినట్లు తెలిసింది.

అయితే ఉద్యోగుల నిజమైన కష్టనష్టాలకు సంబంధించి వివరించేహక్కు తమకు ఉండాలని మొత్తంమీద పార్లమెంట్ సభ్యులు అభిప్రాయపడ్డారు. ఈ చర్చలదృష్ట్యా యీ విషయాన్ని పరిశీలించడానికి శ్రీ నందా సమ్మతించినట్లు తెలుస్తోంది.

ముసాయిదా నియమావళిపై కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యవర్గం ఒక గంటసేపు చర్చించింది.

ఈ సమావేశానికి పార్టీ ఉపనాయకుడు శ్రీ ఎస్. ఎం. ఘోష్ అధ్యక్షతవహించారు.

పార్లమెంటు, శాసన సభ్యులకు మధ్య ప్రవర్తన నియమావళిని రూపొందించడానికి యీ సమావేశం అంగీకారం తెలిపింది.

ఈ సమావేశంలో ఐదుగురు మంత్రులు శ్రీ నందా, చవాన్, స్వరణ్‌సింగ్, సుబ్రహ్మణ్యం, ఎస్. కె. పాటిల్ పాల్గొన్నారు.

పార్లమెంటు, శాసనసభ్యులద్వారా వచ్చే ఫిర్యాదులను తాటస్థ్యవిధంగా పరిశీలించేది— మంత్రులు తెలిపారు.

—:o:—

రేషన్ దుకాణాల్లో ఇస్తున్న జొన్నలు

లోక్‌సభలో ప్రదర్శనకు

అనుమతి నిరాకరణ

న్యూఢిల్లీ, జులై 26 : రేషన్ దుకాణాలో అమ్మినవన్న ఆరోపణతో వాసిరకం జొన్నలు గల ఒక పాకెట్‌ను జనసంఘం సభ్యుడొకరు ఈ వేళ లోక్‌సభ ముందు ఉంచ ప్రయత్నించి విఫలుడయ్యాడు.

దేశంలో దుర్భిక్ష పరిస్థితులను గూరి వచ్చిన ఒక ప్రశ్నకు ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం సమాధానం చెబుతుండగా, శ్రీ హుకంచంద్ కచవియా ఈ ప్రయత్నం చేశారు.

సభలో ఎలాంటి వస్తువులు ప్రదర్శించడానికి తాము అనుమతించమని సభాపతి శ్రీ హుకుంసింగ్ నిష్కర్షగా చెప్పారు. "ఇది చర్చల మందిరంగాని, ప్రదర్శనల మందిరం కాదు" అని ఆయన అన్నారు.

ఆహార ధాన్యాలను గూర్చి సభ్యుడు ఏవైనా ఫిర్యాదులు చేయదలిస్తే, వాటి సమాచారం మంత్రికి అందజేయవచ్చునని కూడా సభాపతి తెల్పారు.

శ్రీ సుల్వే, తదితరులు అడిగిన ప్రశ్నకు శ్రీ సుబ్రహ్మణ్యం ప్రత్యుత్తరమిస్తూ దేశంలో దుర్భిక్ష పరిస్థితి చాలా వరకూ తొలగి పోయిందని చెప్పారు.

రేషన్ దుకాణాలలో సరఫరా అవుతున్న ఆహార ధాన్యాలను గూర్చి ఏవైనా ఫిర్యాదులుంటే తమ దృష్టికి తెచ్చినట్లయితే, తాము వాటిని పరిశీలించ గలమని సభవారికి ఆయన హామీ ఇచ్చారు.

—:o:—

తూర్పుగోదావరి జిల్లా గ్రామాలలో పోలీసు దళం

గడువు మరో సంవత్సరం

ప్రొఫెసర్ [illegible]

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జులై 26 : తూర్పు తీర్యాల్లోర [illegible] గ్రామాలలో [illegible] ఇంతి భద్రతలను కాపాడేందుకు [illegible] పోలీసుదళాన్ని జూలై [illegible] నుండి మరో సంవత్సరంపాటు ఉంచాలని [illegible] ప్రభుత్వం [illegible] యించింది. ఆయా [illegible] కారణంగా [illegible] తెలుస్తున్నది.

ఎయిర్ ఇండియా ఉద్యోగులచే అధికార దుర్వినియోగం

ప్రభుత్వం జాగ్రత్తగా దర్యాప్తు జరపగలదని లోక్‌సభలో శ్రీ సంజీవరెడ్డి ప్రకటన

న్యూఢిల్లీ, జులై 27 : "ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్"కు సంబంధించిన కొంతమంది ఉన్నతాధికారులు అధికారాన్ని దుర్వినియోగం చేశారని వచ్చిన ఆరోపణల గురించి ప్రభుత్వం శ్రద్ధగా దర్యాప్తు జరపగలదని కేంద్ర రవాణా, పౌర విమానయాన శాఖా మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నిన్న లోక్ సభకు హామీనిచ్చారు.

రిజర్వు బ్యాంకి జారీ చేసే 'పి' ఫారాలు (విదేశమారక ద్రవ్యానికి సంబంధించినవి) కోసం పట్టుబట్టకుండానే, ఎయిర్ ఇండియా అధికారులు కొందరు, ప్రయాణికులకు టిక్కెట్లను జారీ చేస్తున్నారన్న ఆరోపణపై ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రత్యేక విభాగం దర్యాప్తు జరుపుతోందని ఆయన చెప్పారు.

దర్యాప్తు జరిపడంలో ఆలస్యం చేస్తున్నందుకు ప్రభుత్వాన్ని శ్రీ వారియర్, శ్రీ మధు మీయాలు నిశితంగా విమర్శించారు.

పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి శ్రీ పూనాచా అంతకుముందు మాట్లాడుతూ కొన్ని సందర్భాలలో దర్యాప్తు పూర్తి అయిందని, మరి కొన్నింటి విషయంలో దర్యాప్తు పురోగతిలో వుందని తెలియజేశారు. 'పి' ఫారాలు లేకుండా ఇప్పటికి 55 సందర్భాలలో విమాన ప్రయాణికులకు టిక్కెట్లు జారీ చేయబడినట్లు ధృవపడింది.

ఈ 55 సందర్భాలలోను తగు కారణం తెలుపవలసిందిగా ఎయిర్ ఇండియా సంస్థకు, టిక్కెట్లను జారీ చేసిన అధికారులకు నోటీసును ఇవ్వడం జరిగిందని మంత్రి చెప్పారు.

తప్పుచేసిన అధికారులను శిక్షించారా అని శ్రీ వారియర్ ప్రశ్నించారు. ఆ అధికారులు ఎవరో చెప్పవలసిందిగా కోరారు.

శ్రీ పూనాచా జవాబిస్తూ, ప్రభుత్వం దృష్టికి రెండు రకాల ఫిర్యాదులు వచ్చాయని, మొదటిదాని ప్రకారం, 'పి' ఫారం పోర్టరీ జరిగినదని, రెండవ దానిలో ప్రయాణికులకు చెల్లింపులు 'పి' ఫారాలను జారీ చేయలేదని అన్నారు.

మొదటి కేసులో బొంబాయి స్టేషన్ మేనేజర్ శ్రీ పి. ఎల్. బక్షీని సస్పెండ్ చేశామని ఆయన చెప్పారు. ఇతర ఫిర్యాదుల విషయంలో "షోకాజ్ నోటీసులు" జారీ అయినవన్నారు.

—:o:—

ఆత్మనిగ్రహం ప్రదర్శించాలి

తిరువేంకటం సభలో రాష్ట్రపతి ఉద్బోధ

తిరువేంకటం, జులై 26: ప్రజలు తమ ప్రవర్తనలో ఆత్మ నిగ్రహాన్ని ప్రదర్శించాలని, రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేడిక్కడ ఉద్బోధించారు.

కేరళ గాంధిస్మారక నిధివారు ఇక్కడ నిర్మించిన గాంధి భవన్‌కు ఆయన ప్రారంభోత్సవం చేస్తూ గాంధిజీ శాంతి, ఆత్మనిగ్రహానికి కట్టుబడినవారని, తరచుగా ఆయన నామస్మరణ చేసే వారిలో చాలమందికి ఇవి లోపించినవని అన్నారు.

నాలుగు లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించిన గాంధి భవన్‌లో వస్తు ప్రదర్శనశాల గ్రంథాలయాల సమావేశాలకు హాలు, బహిరంగరంగస్థలం ఏర్పాటు చేశారు.

రాష్ట్రపతి రాధాకృష్ణన్ గాంధిభవన్‌కు వచ్చినప్పుడు ఆయనకు కేరళ సంప్రదాయంతో కొంతమంది బాలికలు హారతిచ్చి స్వాగతం చెప్పారు. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ పట్టం తానుపిళ్లై కూడా ఈ ఉత్సవానికి హాజరైనవారిలో కలరు. ఈ సభకు కేరళ గవర్నర్ శ్రీ భగవాన్‌సహాయ్ అధ్యక్షత వహించారు.

తర్వాత రాష్ట్రపతి శ్రీ చిత్తిర తిరునాళ్ గ్రంథశాల స్వర్ణోత్సవాలకు ప్రారంభోత్సవం చేస్తూ ఉత్తమ సాహిత్యాన్ని అధ్యయనం చేసి వాటి ప్రభావాన్ని ప్రసరింపచేసుకున్నందువల్ల మానవత విలువలను మరింతగా పెంచుకొనడానికి ఆస్కారం కలుగుతుందని అన్నారు.

ప్రపంచంలోని దేశాలమధ్య మైత్రీసాధన లక్ష్యంవైపు అందరమూ పురోగమిస్తున్నపుడు వివిధ దేశాలలో ఉత్తమ సాహిత్యాన్ని అధ్యయనం చేయడం అత్యంత ప్రయోజనకరమని ఆయన పేర్కొన్నారు. లక్ష రూపాయల ఖర్చులో నిర్మించిన గ్రంథశాల నూతన భవనాలకు కూడా రాష్ట్రపతి ప్రారంభోత్సవం చేశారు.

—:o:—

"ఆసియాపై అమెరికా న్యాయ నిర్ణేతకాదు"

రష్యా విదేశాంగమంత్రి

నిశిత విమర్శ

టోక్యో, జులై 26 ఆసియా ప్రజలకు తమ భవిష్యత్తు నిర్ణయించుకొనే హక్కును నిర్ణయించే న్యాయ నిర్ణేతలుగా అమెరికాను ఎవరూ నియమించలేదని" రష్యా విదేశాంగ మంత్రి ఆండ్రి గ్రోమికో, అమెరికాను నిశితంగా విమర్శిస్తూ అన్నారు.

జపాన్ విదేశాంగ మంత్రి యిచ్చిన విందులో మాట్లాడుతూ జపాన్‌మంత్రి వియత్నాంలో శాంతికై రష్యా శాయశక్తులా కృషి చేయాలి అని చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకుని శ్రీ గ్రోమికో పై విధంగా అన్నారు.

అక్రమధనార్జనదారుని అరెస్టు

మహబూబ్‌నగర్ జిల్లాలో 5 వేల వడ్డీ బస్తాలు స్వాధీనం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్ జులై 26 5 వేల వడ్డీ బస్తాలను జులై 22 వ తేదీన దొంగతనంగా కర్నూలు జిల్లాకు చేర వేయబోయినందుకు, వడ్లను బ్లాకు మార్కెటులో అమ్ముతున్నందుకు ఇక్కడికి 6 మైళ్ల దూరంలో గల షెడ్డుపూడిలో మోతుబరి రైతు చదల వెంకటరత్నాన్ని నేడు అరెస్టు చేశారు. (స్వ. వి.)

—:o:—

కాచీగూడ నిజామాబాద్ మధ్య రైళ్ల రాకపోకలు

జులై 27 నుంచి మామూలుగా కొనసాగింపు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, జులై 26 : కామారెడ్డి, పుష్పాయ్ రైల్వేస్టేషన్‌ల మధ్య రైల్వేలైనుపై జులై 24 వ తేదీ పడ్డ గండ్ల కారణంగా సికింద్రాబాద్ డివిజన్‌లో కాచీగూడ నిజామాబాద్‌ల మధ్య నిలిచిపోయిన రైళ్ల రాకపోకలు జులై 27 వ తేదీన తిరిగి ప్రారంభం కాగలవని భావిస్తున్నారు.

వియత్నాంలో శాంతికి భారత్ కృషి

పైపీపుల్స్ డెయిలీ విమర్శ

అమెరికాకు మద్దతు ఇవ్వడమే ఢిల్లీ లక్ష్యమట

హాంగ్‌కాంగ్, జులై 26 : "అమెరికా సామ్రాజ్యవాదులు, సోవియట్ సిద్ధాంత విద్రోహులు, భారత్ అభివృద్ధి నిరోధకులే" చైనా ప్రభుత్వ అధికార పత్రిక అయిన పెకింగ్ పీపుల్స్ డెయిలీ ఎత్తిపొడిచింది.

అమెరికా ఈ వరకే జెనీవా ఒప్పందాలను త్రోసి పుచ్చిందని ఈ పత్రిక పేర్కొంటూ జెనీవా ఒప్పందాలకు అనుగుణంగా వియత్నాం సమస్య పరిష్కారం కావాలని ఇప్పుడు సూచించడం అసమంజసంగా లేదా ? అని ప్రశ్నించింది.

"మరుగున పడిపోయిన ఈ ఒప్పందాలను పట్టుకొని అమెరికా సామ్రాజ్య వాదులతో చర్చలు జరపాలని అడగడం 310 లక్షల మంది వియత్నాం ప్రజల జాతీయ శ్రేయస్సుకు పొసగేదికాదా ?" అని పీపుల్స్ డెయిలీ ప్రశ్నించింది.

ప్రధాని ఇందిరాగాంధి ఇటీవల జరిపిన మాస్కో పర్యటనను గురించి ఈ వార్తా పత్రిక ప్రస్తావిస్తూ, భారత్ అభివృద్ధి నిరోధకులు జాన్సన్ ప్రభుత్వాన్ని సమర్థించడానికి గాను అటూ ఇటూ పరుగులు తీశారని, అయితే అంతిమ విజయం సాధించే వరకు పోరాటం కొనసాగించాలన్న వియత్నాం ప్రజల దృఢ నిశ్చయాన్ని వారు చలించ చేయలేరని పేర్కొన్నది.

శ్రీమతి గాంధి మాస్కో పర్యటన సోవియట్ యూనియన్ సిద్ధాంత విద్రోహ నాయకుల సిద్ధాంత వ్యతిరేక దోరణిని కూడా ప్రదర్శించేందని తెలియ జేసింది.

శ్రీమతి గాంధి మాస్కో చర్చల అనంతరం వెలువడిన భారత్—సోవియట్ సంయుక్త ప్రకటన "భారత్ అభివృద్ధి నిరోధకుల" ఏడు అంశాల శాంతి ప్రతిపాదనకు పూర్తిగా అమగుణమని పేర్కొన్నది.

సోవియట్ ప్రధాని అలెక్సీ కోసిగిన్ ఈ విషయంలో వారిని తీసుకొనడం మానివేయాలని కోరుతున్నారా ? అని తాను సందేహిస్తున్నటు జూలై 19న శ్రీమతి గాంధి పత్రికా గోష్ఠిలో చేసిన ప్రకటనను ఈ పత్రిక ప్రస్తావిస్తూ, మాస్కో ఒక దాని వెనుక సంలోకటే ఖండనలు చేయవచ్చు కాని, జాంబింగ్ ద్వారా శాంతి చర్చలకై పత్రిడి చేయడానికి అమెరికా, రష్యాలు కలసి ఆడుతున్న నాటకం భారత్ ప్రధాని ప్రకటన వల్ల విదితంగా కాగలదని వివరించింది.

మిజో విద్రోహులు

షిల్లాంగ్, జులై 26 మిజోకొండల్లో కేంద్రపుట్టణమైన ఆయిజాల్ కాపలాకాస్తున్న భద్రతాదళాల చాకిమిజోవిద్రోహులు విన్నరాత్రి స్టెన్‌తుపాకులు, తేలికరకం మరణాయుధాలు, రైఫిళ్లతో కాల్పులు జరిపారు.

సరిహద్దు వివాదం

కొలంబో ప్రతిపాదనలకు చైనా నిర్దిష్టమైన జవాబు ఇస్తే చర్చలు

రాజ్యసభలో శ్రీ స్వరణ్ సింగ్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జులై 27 : కొలంబో ప్రతిపాదనలకు చైనా నిర్దిష్టమైన సమాధానం యిచ్చి, శాంతియుత పరిష్కారం పట్ల ఆసక్తి చూపే వరకు దానితో సరిహద్దు వివాదంపై చర్చలు జరిపే ప్రశ్నే లేదని విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నిన్న రాజ్య సభలో శ్రీమతి సరళా బహదూరియా ప్రశ్నకు సమాధానంగా స్పష్టం చేశారు.

శ్రీ రాజ శంకర్‌సింగ్ ప్రశ్నకు శ్రీ స్వరణ్‌సింగ్ సమాధానమిస్తూ చైనా అధికారులు వాణిజ్యానికి సంబంధించిన అనేకమైన ఆంక్షలను విధిస్తున్న దృష్ట్యా తమ ఆస్తుల విక్రయం జరిగిన తర్వాత చైనాను విడిచి రావడానికి షాంఘైలోని పలువురు భారతీయ వర్తకులు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. అక్కడి భారతీయులలో పెక్కుమంది పాత పరిశ్రమదారులని ఆయన అన్నారు. షాంఘైలోని భారతీయులు ఎదుర్కొంటున్న కష్టాలను పెకింగ్‌లోని భారత రాయబార కార్యాలయం చైనా ప్రభుత్వం దృష్టికి తీసుకొని వచ్చినదని చైనానుంచి వెళ్లగోరే వారికి తగు సౌకర్యం కల్పించ వలసిందిగా కూడా కోరినదని ఆయన వివరించారు.

—:o:—

కొట్లాటలో ఇద్దరికి గాయాలు

ఎల్లందులో దుర్ఘటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 25 : ఖమ్మం జిల్లాకుచెందిన ఎల్లందు గ్రామంలో ఈనెల 22 వ తేదీన లారీడ్రైవర్లను, ఫారెస్ట్‌గార్డ్ జట్టణపొందుతున్నవారికి మధ్య జరిగిన కొట్లాటలో యిద్దరు వ్యక్తులు గాయపడ్డారని నేడిక్కడికి సమాచారం అందింది.

కిల్లీదుకాణంవద్ద కూచునివున్న రాఘవులు అనే లారీడ్రైవర్‌ను ఫారెస్ట్ జట్టణస్కూల్ విద్యార్థి ఒకరు కొట్టి, అంతకుముందు ఆ డ్రైవరు అతనితోటివారు తన సహవిద్యార్థి నొకర్ని కొట్టారన్న ఆరోపణతో స్కూలు ప్రిన్సిపాల్‌పట్టదు రాఘవులను తీసుకొని పోయిన ఫలితంగా గలాటా ప్రారంభమైనదని ఆ సమాచారం తెలుపుతున్నది. ఆ తర్వాత ఆ డ్రైవర్‌చు అనుపత్రికి పంపటం జరిగింది.

ఈ సంఘటన జరిగిన పిదప ఆదేరోజ లాత్రి జట్టణపొందుతున్న విద్యార్థులుకొందరు సినిమానుంచి తిరిగివస్తూండగా కొందరు లారీడ్రైవర్లు వారిని కొట్టారు.

ప్రస్తుతం పరిస్థితి ప్రశాంతంగానే వున్నదు, ఆ ప్రాంతంలో పోలీసుబందోబస్తు ఏర్పాటు చేయబడినదనీ తెలుస్తున్నది.

కోసిగిన్ తో ఉథాంట్ చర్చలు

మాస్కో, జులై 26: ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నేడు సోవియట్ ప్రధాని కోసిగిన్‌ను కలుసుకొని వియత్నాం, నిరాయుధీకరణ, యూరోపియన్ సమస్యలపై మూడు గంటలసేపు చర్చలు జరిపారు.

రెండేళ్లక్రితం నికిత్రుష్చేవ్‌ను తొలగించి ఆయనస్థానంలో వచ్చిన సోవియట్ నాయకునితో మొదటిదఫా సమావేశం జరిపేందుకు నిన్న ఇక్కడకు వచ్చిన ఉథాంట్ నిశ్శబ్దమాటంగా నిస్పంకోచంగా రష్యన్ నాయకులతో చర్చలు జరిపి, ఒకరి అభిప్రాయాలను మరొకరు తెలుసుకున్నారని సమితి ప్రతినిధి ఒకరు చెప్పారు.

చర్చించిన అంశాల వివరాలు తెలియజేయడానికి, వియత్నాంలో శాంతికి కొత్త సూచనల అందజేయబడినవేమో తెలియజేయడానికి ఆ ప్రతినిధి నిరాకరించారు.

స్వయంపరిపాలనకు తూర్పు పాకిస్తాన్ ప్రజల పోరాటం

రెండవ దశ ఉద్యమం మరింత తీవ్రంగా సాగే

సూచన : ఆగస్టు 16 నుంచి ఆందోళన

అగర్తల, జులై 26 : రాష్ట్ర స్వపరిపాలనాధికారంకోసం తూర్పు పాకిస్తాన్ ప్రజలు తలపెట్టిన ఉద్యమాన్ని అణచివేయడానికి అయూబ్ ప్రభుత్వం తీసుకొన్న చర్యలను ప్రతిఘటించేందుకై ప్రతిపక్షం వారు సమైక్య సంఘటనగా ఏర్పడడంతో తూర్పు పాకిస్తాన్ ప్రజల ఉద్యమం రెండవదశ మరింత విశాల ప్రాతిపదికపై కార్యరూపం దాల్చగలదని ఇక్కడకు విశ్వసనీయ వర్గాలద్వారా అందిన వార్తలవల్ల తెలుస్తున్నది.

ఆగస్టు 16 నుంచి తన ఆందోళన ఉద్యమం ప్రారంభించ డానికి అవామీలీగ్ సన్నాహాలు చేస్తున్నది. దాదాపు అదే సమయంలో జాతీయ అవామీపార్టీ తన ఉద్యమాన్ని ప్రారంభిస్తుంది.

అల్ప సంఖ్యాక వర్గ వ్యతిరేక భావాలను రేకెత్తించడం ద్వారా జిల్లాలను విభజించడం చేయడానికి ఉద్యమం మొదటిదశలో అధికారులు చేసిన యత్నాలు విఫలమయినవని విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది. కాగా ఇప్పుడు తూర్పు పాకిస్తాన్‌లో విముస్లింలు అల్పసంఖ్యాక వర్గాల శ్రేయో భివృద్ధికి ప్రచారం చేస్తున్నారు. భారత—పాకిస్తాన్‌ల మధ్య సంయుక్త వారద నిరోధక కార్యక్రమం నిర్వహణకు ఇటీవల అవామీలీగ్ పార్టీచేసిన ప్రతిపాదన, భారత్‌తో పాకిస్తాన్ స్నేహత చాలఅవసరమన్న విషయం గుర్తించబడినట్లు సూచిస్తున్నది.

పశ్చిమ పాకిస్తాన్ తమపై ఆధిపత్యం చెలాయిస్తున్నదన్న అభిప్రాయం తూర్పు పాకిస్తాన్‌లో సర్వే సర్వత్ర నెలకొనడం ఈ ఉద్యమానికి బలమైన శక్తులలో ఒకటని ఇక్కడకు వచ్చిన వార్తలు సూచిస్తున్నవి.

ఉద్యమం సందర్భంలో "బెంగాలీలు జాగ్రత్తకావాలి" అని విన వచ్చిన నినాదాలు [illegible] జాన్ని కలిగించినవని, తమ పోరాటం పశ్చిమ ప్రజలు మరింత దీక్షతో పోరాడుతున్నట్లు పైవర్గాల ద్వారా తెలుస్తోంది.



Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd. by P. Radhakrishna at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada-3 Editor: S. Sambhu Prasad. Phone: Vijayawada 5667, 5226.